
News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :290 | ఖమ్మం | బుధవారం, డిసెంబర్ 4, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




# అడ్డుకున్నా.. ఆగేదే లేదు

- విపక్షాలను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు
- కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని కిషన్‌రెడ్డికి సవాల్
- హైదరాబాద్ అభివృద్ధిపై భట్టి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం
- రూ.లక్షన్నర కోట్లతో రాజధాని నగరాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడి

## ఐటీ అంటేనే కాంగ్రెస్

'ఆనాటి ప్రధాని రాజీవ్‌గాంధీ దూరదృష్టితో ఐటీ రంగానికి పునాది వేశారు. తర్వాత నాటి సీఎం నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి హైదరాబాద్‌లో హైటెక్‌సిటీకి శిలాఫలకం వేశారు. తర్వాత చంద్రబాబునాయుడు హైటెక్‌సిటీని నిర్మించి కంపెనీలను తీసుకొచ్చారు. ఆయన తర్వాత వైఎస్సార్ ఐటీ, ఫార్మా రంగాలను మరింతగా విస్తరించారు. ఓఆర్ఆర్, విమానాశ్రయాలను అభివృద్ధి చేశారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కాంగ్రెస్ నేత పీజేఆర్ చేసిన పోరాటాల ఫలితంగానే నగరానికి కృష్ణా, గోదావరి జలాలు వచ్చాయి. హైదరాబాద్‌కు మెట్రోను, కేంద్రం నుంచి రూ.వందల కోట్ల నిధులను తీసుకొచ్చింది కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి. వాటివల్లే నగరంలో ఐటీ, ఫార్మా, స్థిరాస్తి సంస్థలు విస్తరించాయి. రాష్ట్ర ఆదాయంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల వాటా 65 శాతానికి పెరిగింది.



వివరాలు 2లో..



# బిల్డ్ నౌ
## ఇక పర్మిషన్లు ఈజీ

- ఏఐ టెక్నాలజీలో కొత్త యాప్
- బిల్డింగ్ మొత్తాన్ని 3డీలో చూడొచ్చు
- విస్తీర్ణం ఎంతో కూడా తెలిసిపోతుంది
- రెరా వెబ్ సైట్ తో ఈ సిస్టం లింక్ చేస్తారు
- యాప్ పై రెండు నెలల పాటు శిక్షణ
- వచ్చే ఏడాది ఫిబ్రవరి 1నుంచి అమలు
- ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

వివరాలు 2లో..

హైదరాబాద్: ఇంటి అనుమతులు సులభంగా ఇచ్చేందుకు వీలుగా బిల్డ్ నౌ అనే యాప్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తేనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో ఐఐటీ విద్యార్థులు రూపొందించిన ఈ యాప్‌ను ఇవాళ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా ఒక బిల్డింగ్‌లో, కమర్షియల్ కాంప్లెక్స్‌లో బ్లాక్‌లు,హాల్, కిచెన్, బెడ్ రూమ్ వీటిని 3డీలో చూసే అవకాశం ఉంటుంది. ఈ యాప్ కోసం అపార్ట్‌మెంట్ల దగ్గర కియాస్క్‌లను ఏర్పాటు చేయనున్నారు. దాని ఆధారంగా విస్తీర్ణం ఎంత ఉందనేది తెలుస్తుంది. వినియోగదారులు మోసపోకుండా ఉండేందుకే ఈ యాప్‌ను డెవలప్ చేశామని మంత్రి చెప్పారు.రెరా వెబ్‌సైట్‌తో ఈ సిస్టమ్‌ను లింక్ చేస్తామని చెప్పారు. ఈ యాప్‌పై ఆర్కిటెక్‌లు, అపార్ట్ మెంట్ అసోసియేషన్‌లు, ప్రభుత్వ అధికారులకు రాబోయే రెండు నెలల పాటు ట్రైనింగ్ ఇస్తామని మంత్రి చెప్పారు. దీనిని ఫిబ్రవరి 1 నుంచి అందరికీ అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో దాదాపు 60% జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటున్నందున

## ఫడ్నవీస్ సీఎం కాకుండా
# ఏక్‌నాథ్ షిండే కుట్రలు
### సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు



- షిండే వెనుక ఢిల్లీలోని ఓ సూపర్ పవర్ ఉందన్న సంజయ్ రౌత్
- ఢిల్లీలోని బలమైన శక్తి లేకుంటే షిండే కుయుక్తులు చేసేవారు కాదని వ్యాఖ్య
- ఫడ్నవీస్‌కు వ్యతిరేకంగా మహాయుతిలో కుట్రలు జరుగుతున్నాయని ఆరోపణ

వివరాలు 2లో..

## అత్యవసరమైతే నా నెంబర్‌కు
# ఫోన్ చేయండి
### విద్యార్థుల కోసం ఫోన్ నెంబర్ ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి



- విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవద్దని విజ్ఞప్తి
- ర్యాంకుల పేరిట కాలేజీలు ఒత్తిడికి గురి చేయవద్దని సూచన
- అవసరమైతే తన ఆఫీసు నెంబర్ 86880 07954కు ఫోన్ చేయాలని సూచన

అత్యవసరమైతే విద్యార్థులు తనను సంప్రదించవచ్చని... ఆత్మహత్య చేసుకోవద్దని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇంటర్ కాలేజీల్లో విద్యార్థుల మరణాలపై మంత్రి ఆందోళన వ్యక్తం

వివరాలు 2లో..

# ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ పై సస్పెన్షన్ వేటు

- రూ.1 కోటి మేర దుర్వినియోగం చేసినట్టు ఆరోపణలు
- విచారణ జరిపిన విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్
- ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన విజిలెన్స్ విభాగం
- నివేదిక ఆధారంగా సంజయ్ ని సస్పెండ్ చేసిన కూటమి ప్రభుత్వం
- హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఆదేశాలు





గత ప్రభుత్వ హయాంలో సీఐడీని రాజకీయ కక్ష సాధింపుల కోసం వాడుకున్నట్టు ఆరోపణలు రావడం తెలిసిందే. ఐపీఎస్ అధికారి ఎన్.సంజయ్ గత ప్రభుత్వ హయాంలో సీఐడీ చీఫ్ గా వ్యవహరించారు. ఇప్పుడాయనపై సస్పెన్షన్ వేటు పడింది.

వివరాలు 2లో..

# ఆ నీటిలో మాకు అధిక వాటాను ఇవ్వాలి
## కేంద్రానికి తెలంగాణ విజ్ఞప్తి

- గోదావరి-కావేరీ అనుసంధానంతో తరలించే 148 టీఎంసీల్లో సగం ఇవ్వాలన్న తెలంగాణ
- 42 టీఎంసీలకు మించి ఇవ్వలేమన్న కేంద్ర జలశక్తి శాఖ
- నీటి పంపిణీకి సంబంధించి కుదరని ఏకాభిప్రాయం



గోదావరి-కావేరీ నదుల అనుసంధానంతో తెలంగాణ అధిక భూభాగాన్ని కోల్పోతోందని, కాబట్టి తమకు నీటి వాటాలో ఎక్కువ ఇవ్వాలని తెలంగాణ నీటి పారుదల శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు. జాతీయ జల అభివృద్ధి సంస్థ 74వ పాలకమండలి సమావేశం కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ అధ్యక్షతన ఈరోజు జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ నుంచి నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్

వివరాలు 2లో..

# "సీజ్ ద షిప్"... వైరల్ అవుతున్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు



- ఇటీవల కాకినాడ పోర్టులో పవన్ కల్యాణ్ చెకింగ్
- స్టెల్లా అనే నౌకలో తనిఖీలు
- రేషన్ బియ్యం తరలిపోతుండం పట్ల పవన్ ఆగ్రహం
- "సీజ్ ద షిప్" అంటూ స్పాట్ లోనే ఆదేశాలు

వివరాలు 2లో..

# శ్రీకాంతాచారి ప్రాణత్యాగం తెలంగాణ ఎన్నటికి మరువదు







- ఉద్యమకారులపై దమనకాండ, కేసీఆర్ అరెస్ట్‌ను తట్టుకోలేక శ్రీకాంతచారి ఆత్మహత్య చేసుకున్నాడు: కేటీఆర్
- శ్రీకాంతచారి ప్రాణత్యాగం ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిందన్న కేటీఆర్
- శ్రీకాంతచారి ప్రాణత్యాగాన్ని ప్రజానీకం మరువదని స్పష్టీకరణ
- జోహార్ శ్రీకాంతచారి అంటూ హరీశ్ రావు ట్వీట్

వివరాలు 2లో..

# చెరువుల పరిరక్షణకు కఠిన నిర్ణయాలు తప్పవు



- కొంతమంది ఇబ్బందిపడినా చర్యలు తప్పవన్న హైడ్రా కమిషనర్
- శాటిలైట్ మ్యాప్ డేటా బేస్ ద్వారా హైడ్రా చెరువులను గుర్తిస్తున్నట్లు వెల్లడి
- మ్యాప్ ద్వారా గుర్తించి ఆక్రమణలను తొలగిస్తున్నామన్న రంగనాథ్

వివరాలు 2లో..

## పులివెందుల కేంద్రంగా రేషన్ బియ్యం
# అక్రమ రవాణా జరుగుతోంది
### మంత్రి మనోహర్ కు టీడీపీ ఎమ్మెల్సీ లేఖ



- మనోహర్ కు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి లేఖ
- వేంపల్లి, ముదిగుబ్బ వైసీపీ నేతలు బియ్యం అక్రమ రవాణాలో కీలకంగా ఉన్నారన్న ఎమ్మెల్సీ
- మిత్రమనాయుడు అక్రమ రవాణాలో కీలక పాత్ర పోషించాడని ఆరోపణ

వివరాలు 2లో..

## అమరావతి పనులకు మళ్లీ టెండర్లు...
# ఏపీ సర్కారు కీలక నిర్ణయం



- అమరావతిలో ఆగిన పనులపై ఇంజినీర్లతో కమిటీ వేశామన్న మంత్రి నారాయణ
- కమిటీ నివేదిక మేరకు పాత టెండర్లు రద్దు చేస్తున్నట్టు వెల్లడి
- డిసెంబరు చివరి నాటికి కొత్త టెండర్లు పిలుస్తామని వివరణ
- జనవరి నుంచి పనులు ప్రారంభం!
- మూడేళ్లలో అమరావతి పూర్తయ్యేలా కార్యాచరణ

వివరాలు 2లో..

# అడ్డుకున్నా.. ఆగేదే లేదు

రాష్ట్ర ప్రభుత్వం ఏ పని చేపట్టినా ప్రతిపక్షాలు అడ్డుకునేందుకు ప్రయత్నిస్తు న్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతనైతే అభివృద్ధికి అవసరమైన సలహాలివ్వాలని.. అలా కాకుండా ప్రతి దాన్నీ అడ్డుకోవాలనుకుంటే సరైన సమాధానం చెబుతామని విపక్షాలను హెచ్చరించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆయన సచివాలయం సమీపంలో ఐమ్యాక్స్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. పై వంతెనలు, అండర్‌పాస్‌లు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు, రోడ్డు విస్తరణ పనులు, ఇతరత్రా కలిపి రూ.7 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు, పారిశుధ్య కార్మికులకు రక్షణ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం 40 నిమిషాలసేపు ప్రసంగించిన ముఖ్యమంత్రి.. విపక్షాలపై విరుచుకుపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో హైదరాబాద్, రంగారెడ్డి ఇన్‌ఛార్జి మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబులతో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తున్నట్లు వేదికపైనే ప్రకటించారు. భాజపా, భారాస నాయకులకు చిత్తశుద్ధి ఉంటే విమర్శలు మాని, ఉపసంఘానికి సూచనలివ్వాలని కోరారు. మేధావులు, విద్యావంతులూ ఈ కమిటీకి ప్రణాళికలివ్వొచ్చని సూచించారు. సీఎం ప్రసంగం ఆయన మాటల్లోనే..

**40-50 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ**

ఇప్పుడు మరింత అభివృద్ధి అవసరం. 360 కి.మీ. పొడవున రూ.35 వేల కోట్లతో ఆర్‌ఆర్‌ఆర్‌ను నిర్మించబోతున్నాం. అక్కడి నుంచి ఓఆర్‌ఆర్‌కు రేడియల్ రోడ్లను నిర్మించి 60 శాతం తెలంగాణను అభివృద్ధిలో భాగస్వామిగా చేయబోతున్నాం. నాణ్యమైన, సహజసిద్ధ ఆహారాన్ని ప్రజలందరికీ అందించేందుకు ఇబ్రహీంపట్నంలో 250 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి పండ్లమార్కెట్, కూరగాయలు, డెయిరీ, మాంసం తదితర ఉత్పత్తులను భద్రపరుచుకునేందుకు శీతల గోదాములను నిర్మిస్తున్నాం. ముచ్చర్ల ప్రాంతంలో 40-50 వేల ఎకరాల్లో.. సింగపూర్, టోక్యో నగరాలను తలదన్నేలా ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నగరాన్ని నిర్మించుకుందాం. వర్షమొస్తే హైదరాబాద్ అంతా నీట మునుగుతోంది. పదేళ్లలో రూ.20 లక్షల కోట్లు ఖర్చు పెట్టినా అభివృద్ధి జరగలేదు.

**కిషన్‌రెడ్డీ.. రాష్ట్రానికి ఏం తెచ్చారు?**

కిషన్‌రెడ్డీ.. మిమ్మల్ని కేంద్ర మంత్రిని చేసిన ప్రజల కోసం మోదీ వద్దకు వెళ్లి, రూ.25 వేల కోట్లు తీసుకురండి. మురుగునీరు, కొట్టుకొచ్చే శవాలు, వ్యర్థాల మధ్య జీవిస్తున్న మూసీ ప్రాంత ప్రజలకు సకల సౌకర్యాలతో అపార్ట్‌మెంట్లు నిర్మిద్దాం. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రూ.10 వేల కోట్లు మంజూరు చేయిస్తే.. ఇళ్లు, పాఠశాలలు, కళాశాలలు కట్టిద్దాం. బుల్లెట్ రైలు, మెట్రో ప్రాజెక్టులు, గిఫ్ట్‌సిటీలను ప్రధాని మోదీ గుజరాత్‌కు తరలిస్తుంటే మీరు ఏం తీసుకొచ్చారు. నగరంలో మెట్రో రైలు విస్తరణకు రూ.35 వేల కోట్లు కావాలి. ఆర్‌ఆర్‌ఆర్‌కు రూ.35 వేల కోట్లు, రేడియల్ రోడ్లకు రూ.15 వేల కోట్లు కావాలి. వీటికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తీసుకొస్తారో చెప్పండి. కేంద్ర మంత్రి గడ్కరీ వద్ద పెండింగులో ఉన్న ప్రతిపాదనలను ఆమోదింపజేయండి. నగరంలో ఇంకా కొన్ని ఫ్లైఓవర్‌లు అవసరం. వాటిపై మీ విధానమేంటి. ప్రజలకు జవాబు చెప్పండి' అంటూ కిషన్‌రెడ్డిని ఉద్దేశించి సీఎం ఘాటుగా ప్రశ్నించారు.

> **కాలుష్యాన్ని పారదోలుదాం**
>
> **కాలుష్యం దెబ్బకి దిల్లీలో పాఠశాలలకు సెలవులిచ్చారు. వర్షమొస్తే ముంబయి, చెన్నై సముద్రంలా మారుతున్నాయి. బెంగళూరులో సాయంత్రం విమానాశ్రయానికి వెళ్లాలంటే ఉదయం బస్సు ఎక్కాల్సిన పరిస్థితి ఉంది. కోల్‌కతా నిత్యం సమస్యలతో రగులుతోంది. అందుకే అంతా హైదరాబాద్ వైపు చూస్తున్నారు. దీన్ని కాలుష్య రహితంగా, పర్యావరణహితంగా అభివృద్ధి చేసుకుందాం. వర్షాలొస్తే రోడ్లపై ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నగరంలోని 141 ప్రాంతాల్లో భూగర్భ వరద నిల్వ ట్యాంకులను నిర్మిస్తున్నాం. సీఎం రేవంత్‌రెడ్డి**

నగరంలోని పలు ఫ్లైఓవర్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను వర్చువల్ పద్ధతిలో మీట నొక్కి ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. వేదికపై వేం నరేందర్‌రెడ్డి, మధుయాస్కీగౌడ్, అరెకపూడి గాంధీ, శ్రీధర్‌బాబు, భట్టి విక్రమార్క, అద్దంకి దయాకర్, పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంలా మారుస్తాం: ఉప ముఖ్యమంత్రి భట్టి**

కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రసంగిస్తూ.. రాజధాని హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నగరాన్ని డ్రగ్స్, కాలుష్యరహితంగా చేయడానికి శతవిధాల ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. పదేళ్లు పాలించిన భారాస ప్రభుత్వం హైదరాబాద్‌కు చేసింది శూన్యమని విమర్శించారు. ప్రపంచంలోని ఏ నగరాన్ని చూసినా అక్కడి నదులను ప్రక్షాళన చేసి.. పరిసర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేశారని, మూసీని కూడా అలాగే మారుస్తామని చెప్పారు. ఇన్ని అభివృద్ధి పనులు జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏమీ చేయలేమని గ్రహించిన ప్రతిపక్షాలు.. ప్రగతిని అడ్డుకుంటున్నాయని విమర్శించారు. గత భారాస ప్రభుత్వం నగరంలో అండర్ పాస్‌లు, పైవంతెనలు అస్తవ్యస్తంగా నిర్మించిందని, ట్రాఫిక్‌కు శాశ్వత పరిష్కారం లభించేలా రహదారులను నిర్మిస్తున్నామని చెప్పారు.

**నగర పరిశుభ్రతకు చర్యలు : మంత్రి శ్రీధర్‌బాబు**

మహానగరం పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటోందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అందుకే మూసీని ప్రక్షాళన చేస్తున్నట్లు వివరించారు. నగర ప్రజలకు పరిశుభ్రమైన నీరు అందించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, పురోగతిని వివరించడానికి, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించేందుకు ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

**జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు: మంత్రి పొన్నం**

మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగిస్తూ.. నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ఎంతో అభివృద్ధి చేసి చూపించినట్లు తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేలా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్‌ను నగర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఫలితంగా మురుగు నీరు కాలనీల్లోకి రాకుండా జాగ్రత్తపడొచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరెకపూడి గాంధీ, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, ఎం.ఎస్. ప్రభాకర్, పట్నం మహేందర్‌రెడ్డి, అమీర్ అలీఖాన్, పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రగతి పథంలో తెలంగాణ: సీఎం**

తెలంగాణను ప్రగతి పథంలో నడిపించేందుకు.. ప్రజాపాలనలో చేస్తున్న కృషికి ప్రతి పౌరుడూ భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. ఏడాది పాలన సందర్భంగా 'ఎక్స్'లో ఆయన స్పందించారు. 'మేం రుణాలు, కేటాయింపులు, రాబడి మెరుగుదల, చెల్లింపుల నిర్వహణపై దృష్టిపెట్టాం. అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. ఇంకా చాలా ముందుకు వెళ్లాల్సి ఉంది. ఈ ప్రయత్నంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఆహ్వానిస్తున్నాను. ఈ సత్ఫలితాలను సాధించినందుకు నా క్యాబినెట్ సహచరులు, ఎమ్మెల్యేలు, నాయకులు, అధికారులు.. అందరినీ అభినందిస్తున్నాను' అని పేర్కొన్నారు.

# బిల్డ్ నౌ.. ఇక ఇంటి పర్మిషన్లు ఈజీ అంటున్న సర్కారు

- మొదటి పేజి తరువాయి

ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి.. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నామని, గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నామని చెప్పారు.

**రియల్ ఎస్టేట్‌లో హైదరాబాద్ టాప్**

రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ మొదటి స్థానంలో ఉందని రిపోర్టులు చెబుతున్నాయని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్ ప్రజలే గృహ రుణాలు అధికంగా తీసుకుంటున్నారని వెల్లడించారు. ఇక్కడ సాఫ్ట్ వేర్ కంపెనీలు పెరుగుతున్నాయని అన్నారు. 250 కోట్ల ఎక్కువ నెట్ వర్త్ ఉన్న వాళ్ళు హైదరాబాద్ 467 మంది ఉన్నారు ఇది బెంగళూరు కంటే ఎక్కువని చెప్పారు. ఇక్కడే ఎక్కువ మంది హెూం లోన్స్ తీసుకుంటున్నారని అన్నారు. హైదరాబాద్ లో 9.5 లక్షల మంది కి పైగా ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారని చెప్పారు. 2024 లో ప్రపంచంలో లో టాప్ 5 సిటీ లో హైదరాబాద్ ఉందని రిపోర్ట్ ఇచ్చాయని వివరించారు.

## ఆ నీటిలో మాకు అధిక వాటాను ఇవ్వాలి

- మొదటి పేజి తరువాయి

అనిల్ కుమార్, ఇంజినీర్లు వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును తెలంగాణ నుంచి చేపడుతున్నందున అధిక వాటా ఇవ్వాలన్నారు. గోదావరి-కావేరీ అనుసంధానంతో తరలించే 148 టీఎంసీల్లో సగం వాటా ఇవ్వాలన్నారు.అయితే ఇలా మళ్లించే నీటిలో 42 టీఎంసీలకు మించి నీటిని తెలంగాణకు ఇవ్వలేమని కేంద్ర జలశక్తి శాఖ స్పష్టం చేసింది. నీటి వాటా పంపిణీకి సంబంధించి రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఈ నెలాఖరున మరోసారి సమావేశం నిర్వహించాలని కేంద్ర జలవరుల శాఖ భావిస్తోంది.

## చెరువుల పరిరక్షణకు కఠిన నిర్ణయాలు తప్పవు

కొంతమంది ఇబ్బందిపడినప్పటికీ చెరువులు, నాలాల రక్షణలో కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగిన జియో స్మార్ట్ ఇండియా రెండో సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జియో సైన్స్ ఇప్పుడు ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైందన్నారు.పారిశ్రామిక రంగాలతో పాటు ప్రభుత్వాలకు ఈ జియో స్పేషియల్ టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతోందన్నారు. జియో స్పేషియల్ టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ప్రధానమైనదన్నారు.శాటిలైట్ మ్యాప్ డేటా బేస్ ద్వారా హైడ్రా ఆయా ప్రాంతాల్లోని చెరువులను గుర్తిస్తోందన్నారు. ఇది చెరువుల సంరక్షణ కోసం ఎంతో ఉపయోగపడుతోందన్నారు. మ్యాప్ ద్వారా ఆక్రమణలను గుర్తించి తొలగిస్తున్నట్లు చెప్పారు. నాలాలు ఆక్రమణకు గురై వాటి మధ్య ఇంటర్ కనెక్టివిటీ పోయి వ్యర్థ జలాలు చెరువుల్లో కలుస్తున్నాయన్నారు.

## ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ పై సస్పెన్షన్ వేటు

- మొదటి పేజి తరువాయి

అయితే, అవినీతి చర్యల కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. సంజయ్ ఇంతకుముదు ఫైర్ డిపార్ట్ మెంట్ డీజీగా పనిచేశారు. ఆ సమయంలో రూ.1 కోటి మేర దుర్వినియోగం జరిగిందన్న విషయాన్ని విజిలెన్స్ శాఖ నిర్ధారించింది. పనులు పెద్దగా జరగకుండానే భారీ మొత్తంలో చెల్లింపులు చేసినట్టు గుర్తించింది. సౌత్రిక టెక్నాలజీస్ అండ్ ఇన్ ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థతో కలిసి సంజయ్... ఈ మేరకు దుర్వినియోగానికి పాల్పడినట్టు వెల్లడైంది. దీనిపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా సంజయ్ పై సర్కారు సస్పెన్షన్ వేటు వేసింది. సంజయ్ హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఆదేశాలు జారీ చేసింది. దళితులకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన కల్పించే కార్యక్రమాల పేరిట ఆయన దుర్వినియోగానికి పాల్పడ్డట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంలోనే ఆయన తాజాగా సస్పెండ్ అయ్యారు.

## ఫడ్నవీస్ సీఎం కాకుండా ఏక్‌నాథ్ షిండే కుట్రలు

బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్‌కు ముఖ్యమంత్రి పదవి దక్కకుండా ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కుట్రలు చేస్తున్నారని శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) నేత సంజయ్ రౌత్ ఆరోపించారు. ఈ కుయుక్తులకు ఢిల్లీలోని ఓ సూపర్ పవర్ షిండేకు అండగా నిలుస్తోందన్నారు.ఆయనకు ఢిల్లీలోని బలమైన శక్తి అండ లేకుంటే కనుక మెజార్టీ స్థానాలు కలిగిన బీజేపీకి వ్యతిరేకంగా పదవి కోసం ఇన్ని ప్రయత్నాలు చేసేవారు కాదన్నారు. ఫడ్నవీస్‌కు వ్యతిరేకంగా మహాయుతిలో కుట్రలు జరుగుతున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. ఇదిలా ఉండగా, వైద్యం కోసం థానే వెళ్లడానికి ముందు ఏక్‌నాథ్ షిండే మీడియాతో మాట్లాడుతూ... సీఎం ఎంపిక విషయంలో బీజేపీకి పూర్తి మద్దతు ప్రకటిస్తానని వెల్లడించారు.దీంతో ఆయన ఉపముఖ్యమంత్రి పదవికి అంగీకరించి ఉంటారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తనకు హెూంమంత్రి పదవిని ఇవ్వాలని షిండే పట్టుబడుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. కేంద్రమంత్రి రాందాస్ అథవాలే ఈరోజు షిండేతో చర్చలు జరిపారు. డిప్యూటీ సీఎం పదవికి అంగీకరించాలని సూచించారు.

## "సీజ్ ద షిప్"... వైరల్ అవుతున్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు

ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొన్ని రోజుల కింద కాకినాడ పోర్టులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, రేషన్ బియ్యం అక్రమ తరలింపును గుర్తించారు. ఆయన కాకినాడ నుంచి ఆఫ్రికా వెళుతున్న స్టెల్లా అనే నౌకను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నౌకలో పీడీఎస్ బియ్యం ఉన్నట్టు గుర్తించి "సీజ్ ద షిప్" అంటూ ఆదేశాలు జారీ చేశారు. పోర్టు ఉన్నది స్మగ్లింగ్ చేసుకోవడానికా... మీ బాస్ కు తెలుసా... ఎంత డేంజరస్ గేమ్ ఆడుతున్నాడో? ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశం అంటూ నౌక సిబ్బందిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గత మంత్రులకు భిన్నంగా స్పాట్ లోనే స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం ద్వారా పవన్ తన ప్రత్యేకతను చాటుకున్నారు.

కాగా, పవన్ "సీజ్ ద షిప్" అంటూ చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. దీనికి సంబంధించిన వీడియోలను జనసైనికులు, పవన్ అభిమానులు విపరీతంగా లైక్, షేర్ చేస్తున్నారు.

అటు, పవన్ ఆదేశాలతో అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది. పవన్ ఆదేశాలతో రెవెన్యూ, పోలీసు, పౌరసరఫరాల శాఖ, పోర్టు, కస్టమ్స్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ తాజాగా మల్టీ డిసిప్లినరీ కమిటీని ఏర్పాటు చేశారు.

## అమరావతి పనులకు మళ్లీ టెండర్లు... ఏపీ సర్కారు కీలక నిర్ణయం

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి, రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. అమరావతి పనులకు మళ్లీ టెండర్లు పిలవాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. అమరావతిలో ఆగిన పనులపై ఇంజినీర్లతో కమిటీ వేశామని చెప్పారు. కమిటీ నివేదిక మేరకు టెండర్లు రద్దు చేసి, మళ్లీ పిలిచేందుకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. రూ.11,471 కోట్లతో అమరావతిలో పనులు చేపట్టాలని నిర్ణయించినట్టు మంత్రి నారాయణ పేర్కొన్నారు.

అమరావతిలో నిర్మించిన ఆస్తులకు గత ప్రభుత్వ హయాంలో రూ.286 కోట్ల మేర నష్టం వాటిల్లిందని అన్నారు. రహదారుల ధ్వంసం కారణంగా మరో రూ.150 కోట్ల నష్టం జరిగిందని తెలిపారు. ఇప్పుడు మళ్లీ టెండర్లు పిలవడం ద్వారా రూ.452 కోట్ల మేర అదనపు జీఎస్టీ భారం పడుతుందని వివరించారు. 014-19 మధ్య మిగిలిన పనుల విలువ రూ.7,391 కోట్లు అని మంత్రి నారాయణ వెల్లడించారు. టెండర్ల ద్వారా పనుల విలువ రూ.2,507 కోట్ల మేర పెరిగిందని... గత ప్రభుత్వం పనులు చేసి ఉంటే, ప్రస్తుత ప్రభుత్వంపై ఈ భారం తగ్గేదని అన్నారు. ఇక, ట్రంక్ రోడ్ల నిర్మాణానికి రూ.461 కోట్ల మేర ధర పెరిగిందని, అమరావతిలో 320 కిలోమీటర్ల మేర ప్రధాన రహదారులు, 1200 కిలోమీటర్ల మేర లేఅవుట్ రోడ్లు పూర్తి కావాల్సి ఉందని తెలిపారు. అసెంబ్లీ భవనం, హైకోర్టు భవనం, 5 పరిపాలనా భవనాలు, 3,600 అపార్ట్ మెంట్లు పూర్తికావాల్సి ఉందని మంత్రి నారాయణ వివరించారు. రాజధానికి సంబంధించి సాంకేతిక, న్యాయపరమైన అంశాలన్నీ పూర్తయ్యాయని, నెలాఖరులో అన్ని టెండర్లు పిలిచి వచ్చే నెలలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మూడేళ్లలో పనులన్నీ పూర్తి చేసేలా కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. రాజధాని పనులకు గతంలో రూ.41 వేల కోట్ల మేర అంచనాలు రూపొందించామని, ఇప్పుడు ఆ పనులకు మరో 30 శాతం మేర అదనంగా ఖర్చవుతుందని అన్నారు.

## పులివెందుల కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోంది

ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి లేఖ రాశారు. పులివెందుల కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోందని లేఖలో ఆయన పేర్కొన్నారు. పులివెందుల... అనంతపురం జిల్లా సరిహద్దులలో ఉండడంతో అక్రమ రవాణాకు, బియ్యం నిల్వలకు వీలుగా ఉంటుందన్న కారణంతో స్మగ్లర్లు దీన్ని తమ స్థావరంగా మార్చుకున్నారని వివరించారు. 2019 నుంచి గత ప్రభుత్వ హయాంలో స్మగ్లింగ్ కు పాల్పడినవారే,

ఇప్పుడు కూడా స్మగ్లింగ్ చేస్తున్నారని రాంగోపాల్ రెడ్డి వివరించారు. వేంపల్లి, ముదిగుబ్బ ప్రాంతానికి చెందిన వైసీపీ నేతలు ఈ అక్రమ రవాణాలో కీలకంగా ఉన్నారని చెప్పారు. ముదిగుబ్బకు చెందిన వైసీపీ నేత మిత్రమనాయుడు గత ఐదేళ్లుగా రేషన్ బియ్యం అక్రమ రవాణాలో కీలక పాత్ర పోషించాడని తెలిపారు.ఒక్క పులివెందుల నియోజకవర్గంలోనే ఈ స్మగ్లర్ల ఆదాయం నెలకు రూ.1 కోటి వరకు ఉందని తెలిపారు. అధికార యంత్రాంగం ఈ తంతును చూసీచూడనట్టు వదిలేస్తోందని, చిన్న చిన్న కేసులతో సరిపెడుతున్నారని వివరించారు. బియ్యం అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని

మంత్రి నాదెండ్లను కోరారు. పులివెందుల నుంచి అనంతపురం జిల్లాకు ఉన్న సరిహద్దులో నిఘా పెంచాలని విజ్ఞప్తి చేశారు. పులివెందుల ప్రాంతంలోని రైస్ మిల్లులు, బియ్యం గోడౌన్లపై నిత్యం నిఘా ఉంచాలని, అక్రమ రవాణా గురించి తెలిసినా పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని రాంగోపాల్ రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు.

## శీకాంతాచారి ప్రాణత్యాగం తెలంగాణ ఎన్నటికి మరువదు

తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండను, కేసీఆర్ అరెస్టును చూసి తట్టుకోలేక శ్రీకాంతచారి ఆత్మహత్య చేసుకున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శ్రీకాంతచారి ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిందని గుర్తు చేసుకున్నారు. ఆయన అమరత్వం గొప్పదని, ఆయన ప్రాణత్యాగాన్ని తెలంగాణ ప్రజానీకం ఎన్నటికీ మరువదన్నారు.శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా ఎక్స్ వేదికగా నివాళులర్పించారు. "శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా ఆయనకు జోహార్లు అర్పిస్తున్నాను. జోహార్ శ్రీకాంతచారి! జై తెలంగాణ" అని రాసుకొచ్చారు.

**హరీశ్ రావు నివాళి**

మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతచారి 15వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు నివాళులర్పించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అగ్నికి ఆహుతి అవుతూ కూడా 'జై తెలంగాణ' అని నినదించిన పోరాటయోధుడు శ్రీకాంతచారి అని పేర్కొన్నారు. కేసీఆర్ అరెస్టును, ఉద్యమకారులపై ప్రభుత్వ అణచివేతను సహించలేక ఆత్మబలిదానం చేసుకున్నాడన్నారు. జోహార్ శ్రీకాంతచారి అని ట్వీట్ చేశారు.

## అత్యవసరమైతే నా నెంబర్‌కు ఫోన్ చేయండి

- మొదటి పేజి తరువాయి

చేశారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ... పది రోజుల్లో ముగ్గురు విద్యార్థుల ఆత్మహత్య బాధాకరమన్నారు.

కాలేజీ యాజమాన్యం ర్యాంకుల పేరిట ఒత్తిడికి గురి చేసే విధానాలు విడనాడాలని సూచించారు. విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అత్యవసరమైతే తన ఆఫీసు ఫోన్ నెంబర్ 86880 07954కు ఫోన్ చేయాలని విద్యార్థులకు సూచించారు. అంతేకాదు, minister.randbc@gmail.com ఈ-మెయిల్ ఐడీ ద్వారా కూడా సంప్రదించవచ్చని తెలిపారు.

## మలిదశ ఉద్యమ అమర వీరుడు కాసోజు శ్రీకాంత చారి 15వ వర్ధంతి



**బూర్గంపహాడ్ డిసెంబర్ 3న ( సి.కె.న్యూస్):** బూర్గం పహాడ్ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో తెలంగాణ అమరవీరుడు తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరవీరుడు కృష్ణమాచారి 15వ వర్ధంతి సందర్భంగా మండల బిసి సంఘం ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు దాసరి సాంబ జిల్లా కార్యదర్శి బెజ్జంకి కనకాచారి మండల ఉపాధ్యక్షులు చిప్పరాజు కణసాని కృష్ణమాచారి కందు కూరి శ్రీనివాసచారి కనసాని నాగరాజు వేదాంత ఆచారి జలబాక వినోద చారి కోటేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

- ప్రతి గ్రామానికి సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయాలి.
- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ముసలి సతీష్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 03,** మొన్న కురిసిన వర్షాలకు రోడ్లమీద ఉన్న ధాన్యం మొత్తం తడిసిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని తడిసిన ధాన్యాన్ని పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని గిట్టుబాటూ ధరలు కల్పించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు. ఆరు కాలం కష్టపడి పెట్టుబడులు పెట్టి ఆలు పుస్తకాలు తాకట్టు పెట్టి అప్పులు తీసుకొచ్చి పంటలు పండిస్తే అకాల వర్షాలతో ధాన్యం మొత్తం తడిసిపోయిందని ఆ తడిసిన ధాన్యాన్ని ఎవరు కొనుగోలు చేయడం లేదని తడిసిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రతి గ్రామానికి సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, సన్నాల కు బోనస్సులు ఇవ్వాలని రెండు లక్షల రుణమాఫీ రద్దు చేయాలని ఆయన అన్నారు. పూర్తిగా ఏజెన్సీ మండలమైన చర్లలో సిసిఐ కేంద్రాలు లేకపోవడం వల్ల మధ్యవర్తులు తక్కువ రేటుకు కొంటూన్నారని బయట ఎక్కువ రేటుకు అమ్ముతూ రైతులని మోసం చేస్తున్నారని ఆ మోసాలను కూడా అరికట్టాలని ఆయన అన్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే తడిసిన పంటను పండించిన పంటను కొనుగోలు చేసే విధంగా చేయాలని లేని చోదశలో వారి ఆందోళన చేయాల్సి వస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీఎఫ్ ఆల్ ఇండియా ట్రైబల్పురం జిల్లా నాయకులు గొంది ముయ్యన్న రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రోత్సాహంతోనే చిన్న పత్రికల మనుగడ

- అన్ని కమిటీల్లో ప్రాతినిధ్యం కల్పించాలి



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 03:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే చిన్న పత్రికల మనుగడ సాధ్యమని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అన్నారు. మంగళవారం విశాఖలోని సీతంపేట వద్ద ఒక ప్రైవేట్ కార్యాలయం లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అనుబంధమైన స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ చిన్న పత్రికల మనుగడకు ప్రభుత్వాలు తరచూ ప్రకటనలు ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు. నిరంతరం జర్నలిస్టుల సంక్షేమం కోసం పరితపిస్తూ అవిశ్రాంతంగా పోరాడుతున్న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చిన్న పత్రికలకు అన్నివిధాలా అండగా నిలుస్తుందని శ్రీనుబాబు అన్నారు. ప్రజా సమస్యలను నిత్యం ప్రభుత్వ దృష్టికి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళుతూ సమాజ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్న చిన్న పత్రికలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీనుబాబు అన్నారు. ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షుడు పోతుమహంతి నారాయణ,ప్రధాన కార్యదర్శి జీ శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న,మధ్య తరగతి పత్రికలకు అన్ని కమిటీ ల్లో ప్రాతినిధ్యము, కల్పించి,తరచుగా ప్రకటనలు ఇచ్చి అండగా నిలవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.అనంతరం గంట్ల శ్రీనుబాబు, నారాయణ,జీ శ్రీనివాస్ లను స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు బహుకరించారు.ఈ సమావేశంలో స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీ ఎస్ జగన్మోహన్,కార్యదర్శి కే శ్రీనివాస్,గౌరవ సలహాదారు మహేష్ బాబు,కోశాధికారి కే వీ శర్మ,ఉపాధ్యక్షులు చక్రపాణి,వెంకట రెడ్డి, సంయుక్త కార్యదర్శులు రాజశేఖర్, ప్రసాద్,కార్యవర్గ సభ్యులు రాము,హరి తదితరులు పాల్గొన్నారు.

# రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి.

- 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీయాలి.
- ఉత్పత్తిలో నాణ్యత, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- ఏరియా జీఎం లకు సీ ఎం డీ ఎన్.బలరామ్ ఆదేశాలు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), డిసెంబరు 03,** పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ను దృష్టిలో ఉంచుకుని సింగరేణి తో ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరిపడా బొగ్గును సరఫరా చేసేందుకు వీలుగా రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ ఆదేశించారు. బొగ్గు ఉత్పత్తి సాధనకు వీలుగా రోజుకు 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న 120 రోజుల్లో ప్రతీ నిమిషం విలువైనదని.. ఉత్పత్తి లక్ష్య సాధనకు అన్ని ఏరియాలు సమష్టిగా కృషి చేయాలన్నారు.

మంగళవారం అన్ని ఏరియాల జీఎం లతో ఉత్పత్తి పై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గనులలో ప్రతీ నిమిషం ఉత్పత్తికి కీలకమైనదని, ఆలస్యంగా ఉత్పత్తి కార్యకలాపాలు జరగకుండా ప్రతీ గని మేనేజర్, ప్రాజెక్టు అధికారి చొరవ తీసుకోవాలన్నారు. ఉదయం 7 గంటల వరకు అందరు అధికారులు గనుల వద్దకు చేరుకుని కార్మికులకు దిశా నిర్దేశం చేయాలని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ విధిగా 8 గంటల పాటు పనిచేసేలా చూడాలని, క్రమశిక్షణ పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

కంపెనీ యంత్రాల పనితీరును మెరుగుపరచాలని, కనీసం 18 గంటలు వినియోగించేలా చూడాలన్నారు. అదే సమయంలో ఉత్పత్తి సాధనలో నాణ్యతకు, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం ద్వారా సింగరేణి వినియోగదారులను కాపాడుకోగలమని, పోటీ మార్కెట్లో నిలదొక్కుకోగలమన్నారు. స్వీయ రక్షణ కు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, తద్వారా ప్రమాదాలను నివారించ వచ్చన్నారు.

నూతన ప్రాజెక్టులైన కొత్తగూడెం లోని వీకే ఓసీ, ఇల్లందు లోని రోంపేడు ఓసీలో వచ్చే మూడు నెలల్లో ఉత్పత్తి ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. అదే సమయంలో ఒడిశా నైనీ బ్లాక్లో చెట్ల గణన కొంత పూర్తయిన నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తితో ముడిపడిన ఇతర కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

ఈ సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, వేంకటేశ్వరరెడ్డి, జీఎం (కో ఆర్డినేషన్) ఎస్డి. ఎం.సుభానీ, జీఎం (మార్కెటింగ్) డి.రవిప్రసాద్, కార్పోరేట్ జీఎంలు, ఏరియా జీఎంలు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి.




- టీ ఎస్ యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కృష్ణ డిమాండ్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 03,** భద్రాచలం ప్రాంతీయ కార్యాలయం నందు భద్రాచలం 11 వ మహాసభ విజయవంతంగా నిర్వహించరు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ మహా సభకు హాజరైన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తక్షణమే సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరడం జరిగింది. సంవత్సర కాలంగా ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులను చెల్లించాలని, గురుకులాల లో అమలవుతున్న అహేతుకమైన పాఠశాల సమయాలను సవరించాలని, కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న సి ఆర్ టి లకు మినిమం టైం స్కేల్ తో జీతాలు చెల్లించాలని, గిరిజన సినిమా పాఠశాలలో పనిచేస్తున్న సి ఆర్ టి లకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలని, 8 వ తారీఖున కొత్తగూడెం కేంద్రం లో జరుగుతున్న జిల్లా మహా సభలకు మండలము నుండి అధిక సంఖ్య లో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం లో టీఎస్ యుటిఎఫ్ అభ్యర్థిగా బరిలో ఉన్న గౌరవ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ని మరొక మారు గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తోటమల్ల రమ , జిల్లా ఉపాధ్యక్షులు బి మురళీమోహన్ , సీనియర్ నాయకులు పి లక్ష్మీ నారాయణ, జిల్లా కార్యదర్శి శైలజ , చర్ల ప్రధాన కార్యదర్శి ఉయిక బాలకృష్ణ , బూర్గంపాడు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సత్యనారాయణ, టి రమేష్ మండలం నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమ్మ ఒడి ట్రస్ట్ చే వృద్ధురాలిని సొంతదారులకు అప్పగింత



**పలమనేరు డిసెంబర్ 3 సి కె న్యూస్:**

జ్వరంతో చిత్తూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో చేరిన పలమనేరుకు వృద్ధురాలిని పది రోజుల చికిత్స అనంతరం డిశ్చార్జి చేసిన తర్వాత ఆమెను పిలుచుకొని పోవడానికి ఎవరు రాకపోవడంతో ఇక చేసేది లేక చిత్తూరు హాస్పిటల్ కి చెందిన డాక్టర్లు మాధవ రెడ్డి వంశీకృష్ణ చిత్తూరుకు చెందిన అమ్మ ఒడి ఆశ్రమ నిర్వాహకులు పద్మనాభ నాయుడు ను సంప్రదించగా...

ఆయన తన సొంత కారులో ఆ వృద్ధురాలిని పలమనేర్ అమ్మ ఒడి టీం పలమనేర్ సేవా కార్యకర్త మధుమోహన్రావు ప్రమీలమ్మ సహకారంతో ఆ వృద్ధురాలి మనవడికి అప్పగించడం జరిగింది.

అమ్మ ఒడి దాతృత్వానికి స్థానికులు ముగ్ధులయ్యారు.

## సిద్దార్థ ఓకేషనల్ కళాశాలలో క్యాపింగ్ సెర్మనీ కార్యక్రమం.

- విశిష్ట అతిథులుగా స్థానిక ప్రముఖ వైద్యులు రాజేంద్రప్రసాద్, పవన్ కుమార్ రెడ్డి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), డిసెంబర్ 03,** భద్రాచలంలో ప్రముఖ వృత్తి విద్యా కళాశాల సిద్దార్థ లో విద్యార్థులు వృత్తి విద్యలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని కల్పిస్తూ క్యాపింగ్ సెర్మనీ కార్యక్రమాన్ని కళాశాల యాజమాన్యం నిర్వహించింది.

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులు గా స్థానిక ప్రముఖ వైద్యులు సూర్య హాస్పిటల్ డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి,వైద్య అనుభవజ్ఞులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ పాల్గొని మొదటిగా ఫ్లోరెన్స్ నైటింగేల్ పటానికి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్లు మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో నైపుణ్యం తో సరైన ఉపాధి పొందడానికి అవకాశాలు ఉన్నాయని అదేవిధంగా ఏజెన్సీ లో విద్యార్థులకు కచ్చితమైన నైపుణ్యాలతో ప్రాక్టికల్ లా ప్రముఖ హాస్పిటల్ లో తర్ఫీదు ను అందించి అనతి కాలంలోనే మంచి పేరుగాంచిన కళాశాల గా "సిద్దార్థ" కు పేరుందని కళాశాలను కొనియాడారు.

అనంతరం విద్యార్థులకు క్యాపింగ్ కార్యక్రమంలో క్యాపింగ్ అందజేసి విద్యార్థులతో నర్సింగ్ ప్రతిజ్ఞ లో డాక్టర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాజేంద్రప్రసాద్, పవన్ కుమార్ రెడ్డి ,కలశాల అధ్యాపక బృందం, విద్యార్థి విద్యార్థినిలు పాల్గొన్నారు.

## తాపేశ్వరం శ్రీలక్ష్మీగణపతి స్వీట్స్ షాప్ ఫుడ్ సేఫ్టీ, విజిలెన్స్ అధికారుల దాడులు




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 03:** నగరంలోని పలు స్వీట్స్ షాపులపై ఫుడ్ సేఫ్టీ, విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఎంవీపీ కాలనీ టీటీడీ కళ్యాణ మండపం వద్దనున్న తాపేశ్వరం వారి శ్రీలక్ష్మీ గణపతి స్వీట్స్ షాప్, శ్రీశివరామ స్వీట్స్, స్వీట్ ఇండియా తదితర షాపులపై ప్రాంతీయ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పలు ఆహార పదార్థాలను, వాటి తయారికి వినియోగించే వస్తువులను సీజ్ చేశారు. ఈ మేరకు ప్రాంతీయ నిఘా అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కొల్లి శ్రీనివాసరావు మీడియాకు వివరాలు వెల్లడిరచారు. ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీ ఎన్. మురళీకృష్ణ, ఫుడ్ సేఫ్టీ అధికారి జీవీ అప్పారావుల నేతృత్వంలోని తనిఖీ బృందాలు ఆయా స్వీట్స్ షాపులపై దాడులు చేసి వాటిలోని ఆహార పదార్థాల తయారీకి వినియోగించే నాన్ బ్రాండెడ్ నెయ్యి శ్యాంపిల్స్ సేకరించి తనిఖీకి పంపించినట్లు తెలిపారు. వీరందరిపై ఫుడ్ సేఫ్టీ యాక్ట్- 2006 ప్రకారం కేసులు నమోదు చేసి నోటీసులు జారీ చేశామన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా నాణ్యతా ప్రమాణాలు, లైసెన్సులు, ఆయా ఆహార పదార్థాల తయారీ సమయంలో పాటిస్తున్న ప్రమాణాలు, లేబర్ డిపార్ట్మెంట్ నిబంధనలు, జీఎస్టీ తదితర అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు.అదేవిధంగా నగరంలోని ప్రముఖ ఫుడ్ తయారీ కేంద్రాలలో, హెరిటల్స్, క్లౌడ్ కిచెన్స్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రజలకు విక్రయించే సరుకుల విషయంలో అన్ని నాణ్యత, ఆరోగ్య ప్రమాణాలు పాటించాలని, అలా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ప్రజారోగ్యాన్ని పాడుచేసే వారి వ్యాపారాలు సీజ్ చేసి, వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

- విజయోత్సవాల సందర్భంగా స్టేడియం నుండి మున్సిపాలిటీ వరకు 2 కే రన్
- మున్సిపల్ ఆఫీస్ లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు
- 2కే రన్ లో పాల్గొన్న షాద్ నగర్,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి

**సి కె న్యూస్ షాద్ నగర్ : డిసెంబర్ 3:** ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమం లో భాగంగా ఈరోజు మునిసిపాలిటీ ఆధ్వర్యంలో షాద్ నగర్ లోని స్టేడియం నుండి మునిసిపల్ ఆఫీస్ వరకు 2కె రన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ 2కే రన్ ప్రోగ్రాము ను షాద్ నగర్ శాసన సభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. షాద్ నగర్ చౌరస్తాలో ప్రజా పాలన విజయోత్సవాల స్లోగన్స్ చెపుతూ, తిరిగి మునిసిపల్ ఆఫీస్ వరకు 2కే రన్ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు మునిసిపల్ చైర్మన్ నరేందర్, మునిసిపల్ కమిషనర్ శ్రీ వెంకన్న, షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి, మార్కెట్ చైర్మన్, మార్కెట్ వైస్ చైర్మన్, ఎంఈఓ, మునిసిపల్ కౌన్సిలర్లు, పొలిటికల్ లీడర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు, ఆరోగ్య సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది, స్కూలు మరియు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. తరువాత షాద్ నగర్ మున్సిపల్ సిబ్బందికి మునిసిపల్ ఆఫీస్ పరిధిలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. మునిసిపల్ సిబ్బంది మరియు వర్కర్స్ మొత్తం 142 మందికి మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో ప్రతి ఒక్కరికి బి.పి, షుగరు మరియు సీ.బీ.పీ పరీక్షలు నిర్వహించడం జరిగింది.వర్కర్స్ కి కావలసిన మందులు కూడా ఇవ్వడం జరిగింది. అని హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు తెలియజేశారు. మెడికల్ క్యాంపులో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి, డాక్టర్ కార్తీక్, డాక్టర్ ముస్తాకిన్, డాక్టర్ బిందు, డాక్టర్ స్వేత, హెల్త్ సూపర్వైజర్ చంద్రకాళ, ల్యాబ్ టెక్నీషియన్స్ వెంకట ముని, అశోక్, శివ, ఏఎన్ఎంలు నిర్మల, లక్ష్మి, కవిత, శ్రీలత మరియు ఆశాలు పాల్గొన్నారు.










# పోలీసు వైద్య శిబిరానికి విశేష స్పందన




- నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగీ

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 03:** పోలీసులు వారి కుటుంబసభ్యుల ఆరోగ్యం లక్ష్యంగా వారికి అన్ని రకాల వైద్యసేవలందిస్తామని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి అన్నారు. కేజిహెచ్ ఆసుపత్రి సూపరంటె%శీ%డెంట్ డాక్టర్ పి.శివానంద, ఇతర వైద్యుల సహకారంతో నగర పోలీసు సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 3000కు పైగా, హెూం గార్డ్ నుండి మొత్తం నగర పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు అందరికీ నెల రోజుల పాటూ కేజిహెచ్ ఆసుపత్రి నందు నిర్వహించబోవు ఈ ఆరోగ్య పరీక్షలను పోలీసు కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ సిబ్బంది కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షల నిర్వహించాలని నేను చేసిన వినతికి సానుకూలంగా స్పందించిన కేజిహెచ్ ఆసుపత్రి సూపరంటెఒడెంట్ ఈ సంక్షేమ కార్యక్రమం ప్రారంభించారన్నారు. పోలీసులు పగలూ రాత్రీ విధులు నిర్వహిస్తూనే ఉంటారు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపే బాధ్యత మా పై ఉన్నదీ, అది మా కర్తవ్యం. ఇప్పటికే పోలీసు సిబ్బంది ఆరోగ్యం నిమిత్తం గత రెండు నెలలుగా ప్రతీ రోజూ ప్రతీ స్టేషన్ నందు, ఏ.ఆర్ నందు అందుబాటులో ఉన్న సిబ్బందికి యోగా నిర్వహించడం జరుగుతుంది, అదే విధముగా ఉభకాయం నుండి పోలీసు సిబ్బంది దూరముగా ఉండేందుకు ప్రతీ ఒక్క పోలీసు సిబ్బందికి వారు ఉద్యోగం నిర్వహించే సమీప పోలీసు కార్యాలయం వద్ద ప్రతీ నెలా నిర్వహించడం జరుగుతుంది, అందులో భారీ ఊబకాయం, ఎక్కవ బరువు కల వారికి పొద్దున్న వేళలలో వారికి సరిపడా వ్యాయామాలు నిపుణులచే నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ నెలా ఆరోగ్యం పట్ల ఉత్తమ శ్రద్ధ కనబరచి మెరుగుపరుచుకున్న సిబ్బందికి ఆ నెల జరుగు క్రైమ్ మీటింగ్లో సత్కరించడం జరుగుతుందన్నారు. అదే విధముగా సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల వైద్య పరీక్షలు వివరాలు డిజిటల్ రూపంలో పొందుపరచడం జరుగుతుందని, అదేవిధముగా మానసిక ఆరోగ్యం పట్ల పోలీసులు మరింత శ్రద్ధ కనబరచాలి, కుటుంబ సమస్యలు, ఆర్థికసమస్యలు, మద్యపానం, అప్పు తీసుకోవడం వంటి ఇతర సమస్యల వల్ల కూడా మానసిక సమస్యలతో బాధపడుతున్న వారి కోసం వారి కుటుంబ సభ్యులు గుర్తించి మాకు తెలియ జేస్తే మేము మీ పేరు బయటకు రాకుండా వారికి తగు చికిత్స అందజేస్తామని తెలిపారు. పోలీసు కుటుంబ సభ్యులకు ఎటు వంటి సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిండింటెంట్ డాక్టర్ వాణీ, ఆర్ఎంవో డాక్టర్ మోహర్, చీఫ్ డైటిషియన్ రమణమూర్తి, గ్రేడ్-2 నర్సింగ్ సూపరిండింటెంట్ కల్పనామౌళీ, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పడమటి మమత నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రం ఉచిత ప్రదర్శన.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 3.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో. శ్రీ వెంకటేశ్వర థియేటర్ లో . రైతు సమన్వయ మాజీ కోఆర్డినేటర్ పడమటి నరేందర్ మమతారెడ్డి ఆధ్వర్యంలో. మండల ప్రజలకు అభిమానులకు కేసీఆర్ సినిమాను అభిమానులకు సొంత నిధులతో మార్నింగ్ షో మార్నింగ్ షో సినిమా .కేశవ చంద్ర రమావత్ అనే సినిమాను మండల ప్రజలు .కేసీఆర్ అభిమానులు కార్యకర్తలు సినిమా తిలకించేందుకు అన్ని విధాలుగా ఏర్పాటు చేసినారు . ప్రజలు కేసీఆర్ అభిమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ మీడియా ద్వారా మాట్లాడుతూ .ఈ సినిమా చూడడం వలన తెలంగాణ రాక ముందుకు ఎలా ఉండే రాష్ట్రం. తెలంగాణ వచ్చినంక ఎలా ఉండే రాష్ట్రం. అనే స్టోరీ ప్రతి ఒక్కరికి అర్థమవుతుందని. ఆమె మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మొగుల్ల శ్రీనివాసు గౌడ్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి పట్టణ అధ్యక్షులు అప్రోచ్ దేగల పాండు చేకూరి గోపాల్ జహంగీర్ ఉప్పలయ్య శాంతి కుమార్ సత్యన్నాయణ పెద్ద ఎత్తున కేసీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## జీవ పరిణామం అణువణువున పరిణామమే.

- కవితా దేవి, జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు



**సీకే న్యూస్ డిసెంబర్ 3 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** :జన విజ్ఞాన వేదిక ధర్మసాగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో, జీవ పరిణామ సిద్ధాంత ప్రచార ఉద్యమంలో భాగంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో వైజ్ఞానిక సదస్సు ఇన్చార్జి ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు . ఈ వైజ్ఞానిక సదస్సులో, సత్యాన్ని చాటుదాం అనే అంశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు కవితా దేవి కీలక ఉపన్యాసం చేస్తూ, ప్రతి జాతి యథాతథంగా కాకుండా తమ పూర్వీకుల నుండి ఆవిర్భవించిందని , మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జీవులు పరిణామం చెందడం అనేది సహజమైన లక్షణం అన్నారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రచురించిన చార్లెస్ డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని వెల్లడించిన పోస్టర్లు ఉపాధ్యాయులు ఆవిష్కరించారు.భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించిన సదస్సులో ఉపాధ్యాయులు పద్మజ, రాజమ్మ ,కిరణ్మయి, రామకృష్ణ ,ప్రసన్నలు కణస్థాయి నుండి జీవుల స్థాయికి నికరంగా ఎలా జరిగిందని సత్యాన్ని విద్యార్థులకు ఉదాహరణలతో తెలియజేశారు.

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ.

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 03,** తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రేసింగ్ ఆఫ్ తెలంగాణగా సంవత్సర కాలంలోనే నిలబెట్టిన సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించేందుకు ప్రభుత్వం దిశా నిర్దేశం చేసింది. అందులో భాగంగానే మంగళవారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ జగదాంబ సెంటర్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ఏర్పాటు చేయగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య జెండా ఊపి విజయోత్సవ ర్యాలీ ని ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్ నందు పి పి ఈ కిట్లు మరియు హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మరియు మునిసిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కార్మికులకు అందజేశారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వంటల ప్రదర్శనను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరకాలం కావస్తున్నందున రాష్ట్రమంతట పండుగలాగా నిర్వహించేందుకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని ఒక్కొకటిగా నెరవేస్తున్నామని ప్రజలకు గుర్తు చేశారు. అతి త్వరలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చేందుకు కసరత్తులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా మన పట్టణాన్ని మనమందరం పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. పారిశుద్ధ కార్మికులకు అతి త్వరలో ఏరియల్స్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ మేనేజర్ అంకు షావలి విజయోత్సవాల ఇంచార్జ్ స్వరూప , మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూర్య కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ , మున్సిపల్ కౌన్సిలర్లు వారా రవి, కటకం పద్మావతి, కొక్కు నాగేశ్వరరావు సయ్యద్ ఆజం , గిన్నారపు రజిత, అంకె పాక నవీన్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి , బంకు శీను, బొల్ల సూర్యం , గోచికొండ శ్రీదేవి మహిళా అధ్యక్షులు స్వరూప, ఏవో శ్రీనివాస్ రెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్లు అధికారులు ప్రభుత్వాసుపత్రి సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాలలోకి రావాలి.......!

- సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్
- యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు....
- బొంతు రాంబాబు డివైఎఫ్ఐ మాజీ నాయకులు.
- యువతి యువకులకు రాజకీయ శిక్షణ తరగతులు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 03,** రాజకీయాలను విశ్లేషిస్తూ యువత రాజకీయాలలోకి రావాలి అని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక చంద్రబాబు నంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లిక్కీ బాలరాజు అధ్యక్షతన జరిగిన యువజన రాజకీయ శిక్షణ శిబిరంలో ఏజే రమేష్ పాల్గొని "ప్రస్తుత రాజకీయాలు యువత పాత్ర" అనే అంశంపై రాజకీయ తరగతిని బోధించారు. యువత పై మతం మత్తు జల్లి బిజెపి ఆర్ఎస్ఎస్ తమ పబ్బం కడుపు కుంటున్నాయని ఆరోపించారు. ఈ దేశం కోసం తమ ప్రాణాలని తునప్రాయంగా విడిచిన భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ సుభాష్ చంద్రబోస్ వంటి మహానయుల చరిత్రలను నేటితరం యువతకు తెలియకుండా బిజెపి విషప్రచారం చేస్తుందని అన్నారు. యువత రాజకీయాలను క్షుణ్ణంగా పరిశీలించి మంచి రాజకీయాల వైపు పయనించాలని కోరారు. ప్రజా సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం ఉద్యమాల నిర్మించడమే సిపిఎం పార్టీకి తెలిసిన రాజకీయాలని అటువంటి రాజకీయాల వైపు యువత కలిసి రావాలని తద్వారా దేశ సమగ్రతను కాపాడటంలో భాగస్వాములు కావచ్చని ఏజే రమేష్ స్పష్టం చేశారు. ఎన్నికల అప్పుడు యువతను ప్రలోభ పెట్టి రాజకీయ కూలీలుగా బూర్జవ పార్టీలు ఉపయోగించు కుంటున్న తీరుని యువత అర్థం చేసుకోవాలని కోరారు. విద్యార్థులకు యువకులకు మంచి రాజకీయాలు నేర్పి నిజమైన దేశ భక్తులుగా తయారు చేసేందుకు సిపిఐ ఎం దేశవ్యాప్తంగా యువకులకు రాజకీయ శిక్షణను నిర్వహిస్తుందని అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో యువజన రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.

దేశ భవిష్యత్తు నేటి యువత చేతుల్లోనే ఉంది...

బొంతు రాంబాబు డివైఎఫ్ఐ మాజీ అఖిలభారత నాయకులు

ఈ దేశ రాజకీయాలను ప్రభావితం చేసే శక్తి యువత లోనే ఉంది అని అటువంటి యువత మంచి రాజకీయాల వైపు పయనించాలని డివైఎఫ్ఐ మాజీ అఖిలభారత నాయకులు బొంతు రాంబాబు కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై యువత ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. బిజెపి విధానాల తోనే నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలు గా మారుతున్నారని రాజకీయ పార్టీలు ఎన్నికల అప్పుడు యువతకి ప్రలోభ పెట్టి గెలిచి గద్దెనిక్కాక వారిని విస్మరిస్తున్నాయని అన్నారు. యువతని పోరాటాల వైపు ఈ దేశ సమగ్రతను కాపాడేందుకే డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ వంటి విద్యార్థి యువజన సంఘాలు పనిచేస్తున్నాయి అన్న విషయాన్ని యువత గుర్తించాలని కోరారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న మతోన్మాద కుచ్చులు యువత పడకుండా మార్క్సిస్టు పార్టీ నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసరి కాకుండా ప్రభుత్వ అధికారులు స్వచ్ఛంద సంస్థను కలుపుకొని సెమినార్లు నిర్వహించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతం నుండి కార్పొరేట్ కళాశాలల వరకు గంజాయి తరలి వెళ్తుందంటే పాలకుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని రాంబాబు విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు యువత భవిష్యత్తుపై చిత్తశుద్ధితో ఆలోచించాలని హితవు పలికారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులను సిపిఐఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రారంభించక పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి సభ్యులు ఎంబి నర్సారెడ్డి కారం పుల్లయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరభద్రం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హరికృష్ణ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి.



## తెలంగాణ అమరవీరునికి ఘనంగా నివాళులు



**సి కే న్యూస్ షాద్ నగర్ : డిసెంబర్ 3 :** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ప్రత్యేక తెలంగాణ కోసం తన ప్రాణాలు అర్పించిన అమరవీరుడు శ్రీకాంతాచారి కి టిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నట్రాజన్ ఆధ్వర్యంలో ఘననివాళులు అర్పించిన టిఆర్ఎస్ నాయకులు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, గుండు ఆశోక్, శరత్ కృష్ణ, సందీప్ సింగ్ బీఆర్ఎస్వి నాయకులు శీలం శ్రీకాంత్, తమకొండ రాజశేఖర్, హనుమంతు, నార్ల శ్రీనివాస్, సత్యం ముదిరాజ్, శేఖర్, సంజు నాయక్, ప్రవీణ్, శివ, నవీన్, తేజ యాదవ్, సాయి తేజ, శివ నాయక్, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గారూ.. ఇంకా ఎదగాలి మీరు..

- ఎమ్మెల్యే వీర్లపల్లి ఏడాది కాలం పూర్తి..
- శుభాకాంక్షలు తెలియజేసిన జర్నలిస్టులు..
- ప్రశంసలే కాదు విమర్శలు కూడా స్వీకరిస్తా.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**సి కే న్యూస్ షాద్ నగర్ :డిసెంబర్ 3:** ఎమ్మెల్యే గారు.. ఇంకా ఇంకా ఉన్నతికి ఎదగాలి మీరు.. ఇంకా పెంచాలి నియోజకవర్గ ప్రగతి జోరు.. అంటూ జర్నలిస్టులు ఆకాంక్షించారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మంగళవారం జర్నలిస్టు కెపి ఆధ్వర్యంలో కలుసుకున్న స్థానిక జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ జర్నలిస్టులు తనపై పూల బోకేతో శుభాకాంక్షలు తెలపడం సంతోషంగా ఉందని, అలాగే తప్పులు జరిగినప్పుడు విమర్శించినా స్వీకరిస్తానని, సమస్యలు ఉంటే తన దృష్టికి తెచ్చినప్పుడు తప్పనిసరిగా పరిష్కరిస్తానని వెల్లడించారు. జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ ఏడాది కాలంలో మీడియా సంతృప్తికరమైన సమాచారం అందించిన ఎమ్మెల్యే రానున్న నాలుగేళ్లలో మరింత ఉన్నతమైన పాలనతో అసెంబ్లీని ఆదర్శవంతంగా తీర్చి దిద్దాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గత స్మృతులను పలువురు నెమరు వేసుకున్నాం. జర్నలిస్టులు టంగుటూరి సంజయ్ కుమార్, సరాపు రమేష్, కస్తూరి రంగనాథ్, మల్లికార్జున్, ప్రవీణ్, శ్రీశైలం, గిరి, సమీ, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## వాహనదారులు హెల్మెట్ వాడండి, ప్రమాదాలు నివారించండి.

- ఎం వీ ఐ ఎస్ వెంకట పుల్లయ్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), డిసెంబర్ 03,** వాహనాలు నడిపేటప్పుడు విధిగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని తద్వారా ప్రమాదాలను నివారించ వచ్చని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ వెంకట పుల్లయ్య పలువురు వాహనదారుల కు అవగాహన కల్పించారు. మంగళవారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో విధులలో భాగంగా వాహన లైసెన్సులు, రిజిస్ట్రేషన్ల నిమిత్తం వచ్చిన పలువురుని ఉద్దేశించి తనదైన శైలిలో వాహనాలను నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకపోవడం వల్ల జరిగే అనర్ధాలను, నష్టపోతున్న కుటుంబాలను ఉదహరిస్తూ, ముఖ్యంగా ఈ రోజుల్లో యువత మితిమీరిన వేగంతో ప్రాణాలు కోల్పోతున్నారని, ఇటువంటి పరిస్థితుల్లో కుటుంబాలు నష్టపోతున్నాయని, యాక్సిడెంట్ల వల్ల జరిగే నష్టాలను కళ్ళకు కట్టినట్లు చెప్పారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని అందులో భాగంగా హెల్మెట్ వాడకం గురించి, అదే విధంగా వాహనం నడిపేటప్పుడు అప్రమత్తతో మెలగాలని ఈ విషయాన్ని అందరికీ తెలియజేయాలని వాహనదారు లకు సూచించారు. వాహనం నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పిస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య కు ధన్యవాదాలు తెలిపారు.

## దొంగను చితక బదిన గ్రామస్తులు

**డిసెంబర్ 04 (సీ కే న్యూస్)చేగుంట :** చేగుంట పట్టణ కేంద్రం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో మక్కారాజు పేట్ రోడ్ లో కొత్తగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణం కోసం తెచ్చిన సెంట్రింగ్ డబ్బాలను దొంగ ఎత్తుకెల్లగా ఇంటి యజమాని అతని కోసం గాలించగా ఆటో స్టాండ్ దగ్గర పట్టుకొని అతని దగ్గర వెతికగా రెండు సెల్ ఫోన్లో దొరికినాయి , అనంతరం గ్రామస్తులు అతన్ని దేహ శుద్ధి చేసి చేగుంట పోలీసులకు అప్పచెప్పడం జరిగింది ,



## నిరుపేద గ్రామస్తులకు ఉచితంగా కంటి ఆపరేషన్లు.

- జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 03,** సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతలో భాగంగా మణుగూరు ఏరియాలోని ప్రాజెక్ట్ ప్రభావిత మరియు పరిసర 25 గ్రామాల్లో వరుస క్రమంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఉంది. అందులో భాగంగా సింగరేణి సేవ సమితి మరియు సింగరేణి వైద్య, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో గత నెల బెస్తగూడెం మరియు తిర్లపురం గ్రామాల్లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాల్లో డా. శేషగిరి రావు ఆధ్వర్యంలో కంటి జబ్బు బాధితులు ఎక్కువగా ఉండటాన్ని గమనించారు.

గ్రామస్తుల కంటి సమస్యకు శాశ్వత పరిష్కారం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆప్తాల మోలోజిస్ట్ అధికారి జి. సంజీవ రావుచే మరో మారు క్షుణ్ణంగా పరీక్షలు నిర్వహించగ మొత్తం 29 మంది కంటి వ్యాధిగ్రస్తులకు ఆపరేషన్ తప్పనిసరి అని గుర్తించరు

29 మందికి ప్రాథమిక పరీక్షల నిమిత్తం మణుగూరు ఏరియా సింగరేణి ఆసుపత్రి నందు సోమవారం నాడు బిపి, షుగర్ మరియు యూరిన్ టెస్టు నిర్వహించడం జరిగింది. పైన పేర్కొన్న 29 మంది నేత్ర పేషెంట్లను ఈ నెల 5వ తేదీన సికంద్రాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్య విభాగం సౌజన్యంతో ఉచితంగా ఆపరేషన్లు చేయడం జరుగుతుంది. ఈ రెండు రోజుల ప్రక్రియలో గ్రామస్తులకు రాను పోను ఉచితంగా రవాణా మరియు భోజన సౌకర్యం కూడా కల్పించ బడుతుందని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డివై. సిఎంఓ మేరీ కుమారి , సింగరేణి ఆసుపత్రి మాట్రిన్ సారహ్ , ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగిందని అధికార ప్రతినిధి మరియు డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ తెలియజేశారు.

## పబ్లిక్ లైబ్రరీలో ఉన్న సదుపాయాలను పరిశీలించిన విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 03 :** సీతంపేటలో పబ్లిక్ లైబ్రరీని ఈరోజు దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అవుతున్నటువంటి విద్యార్థిని, విద్యార్థులతో మాట్లాడారు. పబ్లిక్ లైబ్రరీలో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ లైబ్రరీలో విద్యార్థులకు చదువుకోడానికి ఎంతో ఉపయోగకరంగా ఉందని అదేవిధంగా లైబ్రరీ మరింత అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో టిఎస్ఆర్ ప్రసాద్ ,వర్మ కూటమి శ్రేణులు మాజీ కార్పొరేటర్ రాజు, వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు చంటి, పెద్దలు శివప్రసాద్, రాకేష్ పాల్గొన్నారు.

## వ్యక్తి ఆచూకీ కనిపెట్టి కుటుంబ సభ్యులకు అప్పగించిన ఎం ఆర్ పేట సీఐ భాస్కర్ రావు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 03 :** ఎం ఆర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో కుటుంబ కలహాల వలన ఒక వ్యక్తి ఇంటి నుండి వెళ్లిపోయి కనిపించలేదు అని వచ్చిన పిర్యాదు మేరకు ఎం ఆర్ పేట పోలీస్ వారు అతను కోసం విస్తృతంగా గాలించగా, ఈ రోజు సదరు వ్యక్తి ని వారి కుటుంబ సభ్యులుకు క్షేమంగా అప్పగించడమైనది. డా. శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఎం ఆర్ పేట పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకి బాటలు వెయ్యాలి.

- రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి రిటైర్డ్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), డిసెంబర్ 03,** ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలను సాధించే విధంగా బాటలు వెయ్యాలి అని అన్నారు. మంగళవారం రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి అశ్వాపురం మండలం గొందిగూడెం గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల, వసతి గృహం,మణుగూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల మరియు అశోక్ నగర్ ఎంపీపీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలు భాగంగా ఆయన పాఠశాలల్లో విద్యార్థులకు చేపట్టిన వసతి సదుపాయాలు, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, ల్యాబ్లు, వంటశాలలు మరియు స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. గొందిగూడెం గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాల లో మరుగు దొడ్లలో ట్యాప్ లు లీకేజీ ను గుర్తించిరి పేరు చేయించాల్సిందిగా ఆదేశించారు.వంటశాలలో మధ్యాహ్న భోజన పథకం మరియు వసతి గృహంలో విద్యార్థులకు ఒకే చోట వేరువేరు పదార్థాలు వండటం గమనించిన ఆయన ఒకే చోట విద్యార్థులకు వేరువేరు పదార్థాలు వడ్డించడం సరికాదని అందరికీ ఒకే రకమైన భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వంటశాలలో యంత్ర పరికరాలు పనిచేయకపోవడం, కట్టెల పొయ్యి మీదవండటం ఆయన గుర్తించి వెంటనే వంట పరికరాలని రిపేరు చేయించాల్సిందిగా ఆదేశించారు.

మణుగూరు జడ్పీ హెచ్ ఎస్ హైస్కూల్లో వంటశాల మరియు తరగతి గదులను పరిశీలించి ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏ విధంగా బోధిస్తున్నారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎనిమిదో తరగతి తెలుగు మీడియం గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. కొంతమంది విద్యార్థులు కలెక్టర్, ఇంజనీర్ మరియు డాక్టర్ అవుతామని అన్నారు. ఇంజనీర్ డాక్టర్ చదవాలంటే తెలుగు మీడియం ఎందుకు ఎంచుకున్నారు అని ఆయన విద్యార్థులను అడిగారు. ఉన్నత చదువులు చదవాలంటే ఇంగ్లీష్ మీడియం మరియు ఇంగ్లీష్ లో పట్టు సాధించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అవసరమైన అవగాహన కల్పించి వారి లక్ష్య సాధనకు బాటలు వేయాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మీటింగ్ నిర్వహించి పాఠశాలలో బైలింగ్ వెల్ విధానం, పాఠశాలల్లో సెమిస్టర్ పరీక్ష విధానం మరియు విద్యార్థుల్లో చదవడం మరియు వ్రాయడంలో నైపుణ్యం సాధించుటకు తీసుకోవలసిన చర్యలపై అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో వివిధ పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ జరిగి విద్యార్థులు అనారోగ్యం పాలు అవ్వడాన్ని తెలంగాణ విద్యా కమిషన్ సీరియస్ గా తీసుకుందని, అదే విధంగా రాష్ట్రంలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచడం లో భాగంగానే రాష్ట్రంలో విద్యార్థులకు సమగ్ర విద్యను అందించుటకు గాను నూతన విద్యా విధానం అమలు చేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి అందరి అభిప్రాయాలు సేకరిస్తున్నామని, ఇది విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏదో ఒక నిర్ణయం తీసుకోకుండా ప్రపంచవ్యాప్తంగా, ప్రవేట్ పాఠశాలల్లో,కార్పొరేట్ విద్యా సంస్థల అనుసరిస్తున్న విధానాన్ని పరిగణలోనికి తీసుకొని దీని ద్వారా రానున్న రోజుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వం యొక్క లక్ష్యం అని అన్నారు.

ఈ తనిఖీల లో డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి దాసరి అనసూయ, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా, మహిళా శిశు సంక్షేమ అధికారి లెనినా, కేబీవీపీ అధికారిని అన్నామలై మరియు ఎంఈఓ స్వర్ణ జ్యోతి, హెడ్మాస్టర్ జి.నాగశ్రీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం వితరణ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 3.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 200 మంది అయ్యప్ప స్వామి భక్తులకు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని బాలశెట్టి వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో.

అన్నదానం వితరణ నిర్వహించినారు.

ముందుగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభం చేసినారు .

గురు స్వామి మురళి ఆధ్వర్యంలో బాలిశెట్టి ని ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములు బాలిశెట్టి కుటుంబ సభ్యులను ఆశీర్వదించి భగవంతుని ఆశీస్సులు కలగాలని తీర్థప్రసాదాలు అందజేసినారు.

## మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు కుంటలను కబ్జాకు గురికాకుండా కాపాడాలంటూ దీక్షలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 03,** జూలూరుపాడు మండల వ్యాప్తంగా చెరువుల కుంటలు కబ్జాకు గురై నీటి నిలువ ఉండే వీలు లేక భూగర్భ జలాలు అంతరించి పోతూ ఉన్నవి అదేవిధంగా రైతుల పంటలకు నీరు అందక రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వీటన్నిటికీ పరిష్కారం కావాలి అంటే మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు కుంటలు సర్వే చేసి హద్దులు నిర్మిస్తేనే చెరువులు కుంటలు మిగులుతాయి అంటూ భారతీయ గోరు బంజారా పోరాట సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు మాల మహానాడు మండల అధ్యక్షులు బడుగు వీరస్వామి ఆధ్వర్యంలో ఈనెల 05-12-2024 తారీకున గురువారం నుండి ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ముందు శాంతియుత నిరసన దీక్షలు చేయబోతున్నట్లు పత్రికా ప్రకటన తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో మండల రైతులు పాల్గొని మద్దతు తెలపాలని వారు కోరారు.

## రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి కి వినతి పత్రం.

- తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్.
- హాస్టల్ విద్యార్థుల సమస్యలపై వినతి పత్రం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 03,**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పై ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హాస్టల్ లపై విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పై ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలను విద్యార్థులకు నిజాయితీగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి రిటైర్ ని మర్యాదపూర్వకంగా రామవరం లో కలిసి వినతి పత్రం అందించిన తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ ఈ సందర్భంగా కోటా శివశంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున అన్ని తరగతుల విద్యార్థులకు మెస్ చార్జీలను కాస్మోటిక్ పెంచిందని పెంచిన మేస్ కాస్మోటిక్ చార్జీలను నిజాయితీగా విద్యార్థులకు అందించాలని సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్ అనుమతులు తీసుకురావాలని రాష్ట్ర వ్యాప్తంగా ఔట్సోర్సింగ్ వ్యవస్థని రద్దు చేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తులు ఈఎస్ఐ పీఎఫ్ కట్టకుండా చాలా అవినీతి చేస్తున్నారని వీటన్నిటి పై పూర్తి విచారణ నిర్వహించి అందరికీ న్యాయం చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం కోట శివశంకర్ అన్ని విషయాలపై వివరంగా మాట్లాడుతూ వినతి పత్రాలు అందించడం జరిగింది వినతిపత్రాలు అందించిన వారిలో నాయకులు బత్తిని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఫోర్జరీ సంతకాలతో కార్మికులను మోసం చేసిన ఐఎన్టియుసి.

- అక్రమ సభ్యత్వం రికవరీని నిలిపివేయండి.
- అధికారి సంతకం, సింగరేణి ముద్ర లేని ఆథరైజేషన్ లేఖలను ఎలా అనుమతించారు..?
- వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగా వెంకట్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 03,**ఫోర్జరీ సంతకాలతో సభ్యత్వ అంగీకార పత్రాలు సమర్పించి ఐఎన్టియుసి సంఘం ఆర్థికదోపిడిని ప్రారంభించిందని, దీనిపై సింగరేణి యాజమాన్యం స్పందించి తక్షణమే రికవరీ కి నిలుపుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలనీ సింగరేణి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్రకమిటీ కార్యదర్శి వంగా వెంకట్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ కార్యాలయం "శేషగిరిభవన్"లో మంగళవారం వారు మాట్లాడుతూ గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు కార్మికుడి అనుమతితో ఆథరైజేషన్ లెటర్ ద్వారా ప్రతినెలా వేతనం నుంచి రికవరీ చేసి సంఘాల ఖాతాలో జమ చేయాల్సి ఉంటుందని, ఇందుకు విరుద్ధంగా ఐఎన్టియుసి సంఘం అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. ముద్రించిన ఆథరైజెషన్ లేటర్లలు యాజమాన్యానికి సమర్పిస్తే సింగరేణి యాజమాన్యం ముద్ర, పర్సనల్ జనరల్ మేనేజర్ సంతకం చేసిన అనంతరం యూనియన్లకు అందించిన తర్వాత కార్మిక నుంచి సంతకం తీసుకొని యాజమాన్యానికి సమర్పించాల్సి ఉంటుందని, ఆ లేఖల ద్వారా నెలకు ఆ కార్మికుల నుంచి రూ.యాభై చొప్పున రికవరీ చేసి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ఖాతాల్లో జమచేయాల్సి ఉంటుందన్నారు. దీనికి భిన్నంగా అధికారుల సంతకం, సింగరేణి యాజమాన్యం ముద్ర లేకుండానే ముందస్తుగా కార్మికుల సంతకాలతో సమర్పిస్తే రెండు నెలలకు సంబంధించి సభ్యత్వం రికవరీ చేశారని ఇది సరైంది కాదన్నారు. ఫోర్జరీ సంతకాలు, అధికారి సంతకం, సింగరేణి స్టాంపు లేకుండా రికవరీ చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని, దీనిపై విచారణ జరిపి నష్టపోయిన కార్మికులకు న్యాయం చేయాలనీ, రికవరీ చేసిన సొమ్మును తిరిగి కార్మికుల ఖాతాలలో జమచేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి వీరాస్వామి, కొత్తగూడెం, కార్పొరేట్ బ్రాంచిల కార్యదర్శులు వట్టికొండ మల్లికార్జున్ రావు, రమణమూర్తి, నాయకులూ కె రాములు, సందెబోయిన శ్రీనివాస్, గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సామర్థ్యాలను గుర్తించాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 03,** దివ్యాంగుల సామర్థ్యాలను గుర్తించి ప్రతి ఒక్కరు హృదయం హృదయాలలో స్థానం పొందేలా ఉండాలని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో కొత్తగూడెం రామ టాకీస్ రోడ్ లో హైటెక్ కంప్యూటర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 లో ఏర్పాటు చేశారని వారికి సమాన అవకాశాలు నిర్భయమైన జీవనం విద్యా ఉపాధి హక్కు ప్రధాన ఉద్యోగాలలో నాలుగు శాతం వారికి పబ్లిక్ ప్రదేశాలలో మౌలిక సౌకర్యాలు అందుబాటు లో ఉంచడం చేయాలన్నారు. మరొక అతిథి షాబీర్ పాషా మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి అర్హులైన దివ్యాంగులందరి కీ “ఇందిరమ్మ ఇల్లు,”వారి వాటాను 4% అమలుపరిచే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. విభిన్న ప్రతి భావంతుల సంఘం అధ్యక్షుడు గుండపునేని సతీష్ మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో ముందున్నారని వారు సామాజిక బాధ్యతలు గా సమాజ సేవ కూడా చేస్తున్నారని తెలిపారు కార్యదర్శి మేడి ప్రవీణ్ మాట్లాడుతూ దివ్యాంగు లకు చట్టప్రకారం రావాల్సిన వాటాలను వారికి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఇటువంటి రోజు జరుపుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మెండు రాజమల్లు, మేకల దేవేందర్, శైలజ,బిందు, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు

## ఫోక్సో కేసులో వ్యక్తికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 03,** ఫోక్సో కేసులో వ్యక్తి కి ఐదు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి (ఎఫ్ఎసి ఫో క్సో స్పెషల్ కోర్టు) పాటిల్ వసంత్ తీర్పు చెప్పారు. అశ్వాపురం గ్రామానికి చెందిన 12 సంవత్సరంల మైనర్ బాలిక ను తన ఇంటి సమీపంలోని గల సుగ్గల ఉమామహేశ్వరరావు ( నాని) , తాను పిల్లలతో ఆడుకోవడానికి వెళ్లే క్రమంలో 22 అక్టోబర్ 27న బాధితురాలైన మైనర్ బాలికకు ఉమా మహేశ్వరరావు టెలిఫోన్ వీడియో ద్వారా బట్టలిప్పి ప్రైవేటు పార్టు చూపించమని మరియు అసభ్యకరమైన సమాచారం పెట్టగా బాధితురాలు ఏడుస్తూ అట్టి విషయాన్ని తన తల్లి దండ్రులకు చెప్పి, గతంలో అనగా ఈ సంఘటనకి వారం క్రితం వాళ్ళింటికి చిన్న పిల్లలతో ఆడుకోవడానికి వెళ్ళినప్పుడు ఉమామహేశ్వరరావు తనని ఎత్తుకొని బెడ్ రూమ్ లోకి తీసుకొని వెళ్లి బట్టలు విప్పమని కోరగా, బాధితురాలు అరిచి విడిపించుకుని వచ్చిందని, సెల్ ఫోన్ లో తీయనందున తప్పుడు మెసేజ్లు దురుద్దేశంతో వీడియోలు పెడుతున్నాడని చెప్పగా, బాదిత కుటుంబం ఫిర్యాదు మేరకు అప్పటి అశ్వాపురం పి. ఎస్. సబ్ ఇన్స్పెక్టర్ ఈ నాగుల్ మీ రఖాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో ఉమా మహేశ్వరరావు పై ఛార్జిషీట్ దాఖలు చేశాడు. ప్రాసెక్యూషన్ తరఫున ఎనిమిది మంది సాక్షులను విచారించారు. సుగ్గల ఉమామహేశ్వరరావు ( నానీ) పై నేరం రుజువు కాగా, న్యాయ మూర్తి ఐదు సంవత్సరాలు కఠిన కారాగారా శిక్ష మరియు పదివేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రోస్క్యూషన్ తరఫున ఫోక్సో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి నిర్వహించారు. కోర్టు లైజాన్ ఆఫీసర్ షేక్ అబ్దుల్ ఘని, మరియు, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి సి.ఎం. ఈశ్వర్ లు సహకరించారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం.

- రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల.
- కొత్వాల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుల ఫ్లెక్సీకి పాలాభిషేకం, కేక్ కటింగ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 03,** రైతుల అభివృద్ధి కోసం, వారి సంక్షేమం కోసం తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వుందని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రైతులు పండించిన సన్న ధాన్యానికి రూ. 500/- బోనస్, ఒకే దఫా 2 లక్షల రూ” లు రుణమాఫీ రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని సంగెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో కలిసి కేక్ కట్ చేసారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభ్యుత్వం రైతు ప్రభుత్వం అన్నారు. రైతుల సంక్షేమం కోసం 2 లక్షల రుణమాఫీ, ధాన్యం పై రూ “500/- బోనస్, రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాలు చేపట్టి రైతు సమస్యల పరిష్కారంలో చిత్తశు ద్ధి చాటుతుందన్నారు. రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు, కొండం పుల్లయ్య, గంగుల వెంకటేశ్వరరెడ్డి, గంధం నరసింహారావు, పర్వా సురేందర్ రెడ్డి, పాకాలపాటి రోశయ్య చౌదరి, రావులపల్లి కొండయ్య, అప్పోజు సత్యనారాయణ, రాంబాబు, జారె బాబు, వీరయ్య, ఎలీనాలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు.



**బూర్గంపహాడ్ డిసెంబర్ 3న (సి.కె న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్
మండలం లో కల సారపాక నందు మండల స్థాయి సమావేశం నిర్వహించారు
సభను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా పాలన ఉత్సవాల పరిశీలకులు గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన విజయ ఉత్సవాలు రాష్ట్రమంతా వైభవంగా జరుపుకుంటున్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కోరుకుందని, రైతు భరోసా రుణమాఫీ కొంత జరగలేదని వాటిని తప్పకుండా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు . విజయ డైరీ కి 50 కోట్ల రూపాయలను ఇప్పటివరకు ఈ ప్రభుత్వము ఇవ్వలేదని మా ప్రభుత్వం ఇచ్చినందుకు ఎంతో సంతోషకరమైందని తెలిపినారు. ఈ సభను ఉద్దేశించి గౌరవనీయులు పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ పాయ వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శ్రమ కష్టంతోనే రాష్ట్ర నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రమించి పెనుబాక నియోజకవర్గం లో 36వేల ఓట్ల మెజార్టీతో నన్ను గెలిపించారని, నా గెలుపులో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కృషి ఎంతో ఉందని వారికి జీవితాంతం రుణపడి ఉంటాను అని, కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి నాయకుడికి కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దించింది అంతేకాకుండా యువతను మత్తుకు బానిస చేసిందని అన్నారు. కెసిఆర్ తమ ఫామ్ హౌస్ లను నిర్మించుకోవడం కోసం ధరణిని తీసుకొని వచ్చారని అన్నారు. ఏ రాష్ట్రము చేయని విధంగా ఏకకాలంలో రెండు లక్షల మాఫీ మా ప్రభుత్వమే చేసిందని తెలిపారు. ఏడాది కాలంలో 58వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని అన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందిస్తుందని అన్నారు. 200 యూనిట్లు ఉచిత కరెంటును నిరుపేదలకు అందిస్తున్నామని పేదవారికి వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ పరిధిని రెండు లక్షల నుంచి పది లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనిని అన్నారు. ఆరు గ్యారెంటీల అమలను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిగా అమలు చేస్తుందని అన్నారు. అత్యంత నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు,
అతి త్వరలో రేషన్ కార్డు మంజూరు కు చర్యలు. ఈరోజు నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఈ ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమాలను జరుపుకుంటున్నామని అన్నారు. ముఖ్యముగా రానున్న స్థానిక ఎలక్షన్లో తమ పార్టీని బలోపేతం చేయుటకు కాంగ్రెస్ పార్టీ సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకుని పోవాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఉద్దేశించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు మహిళా నాయకులు అనుభూతి సంఘాల నాయకులు మైనార్టీ నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులు రైతులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# మల్కాపురం స్టేషన్ అభివృద్ధి పనులకు విశాఖ సీపీ శంకబ్రత బాగ్చి శ్రీకారం




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 03:** మల్కాపురం పోలీస్ స్టేషన్ ఆవరణలో స్టేషన్ సీఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేపట్టారు 75 వేలుతో డ్రైనేజీ కాలవలు గార్డెను చేపట్టారు అందులో భాగంగా మంగళవారం విశాఖ సిటీ శంకబత్ర బాగ్చి చేతుల మీదుగా ప్రారంభించి మల్కాపురం స్టేషను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురిసిన వర్షం నీరు స్టేషన్లోకి రావడంతో సుమారుగా 75 వేలుతో డ్రైనేజీ కాలవను చేపట్టే స్టేషన్ బయట సుందరంగా తీర్చేందుకు గార్డెన్ నిర్వహించినట్లు తెలిపారు ఇకపై సిటీలో అన్ని స్టేషన్లో కూడా అభివృద్ధి చెందేటట్టుగా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఏసిపి ఎన్ కాళిదాస్ ఏడిసిపి నారాయణరావు డీసీపీ మేరీ ప్రశాంతి ట్రాఫిక్ సి ఐ షణ్ముఖరావు మల్కాపురం తోటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు దుప్పట్ల పంపిణీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 03,** చిన్నపిల్లల ఆశ్రమాలకు ప్రతి ఒక్కరు విధిగా సహాయ సహకారాలు అందించాలని లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు చిట్టినీడు రామలింగేశ్వర రావు కోరారు. మంగళవారం పట్టణంలోని కారుణ్య చైల్డ్ కేర్ సెంటర్ లో లెన్స్ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రామలింగేశ్వర మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో క్రీడా పరికరాలను అందించమని అదేవిధంగా కారుణ్య చైల్డ్ కేర్ సెంటర్లో శీతాకాలం నేపథ్యంలో చిన్నారులు చలితో ఇబ్బంది పడుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు దుప్పట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ కారుణ్య చైల్డ్ కేర్ వంటి బాలల ఆశ్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని భవిష్యత్తులో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ ఆశ్రమానికి కావాల్సిన సహాయ సహకార అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఉమాశంకర్ నాయుడు లైన్స్ క్లబ్ సభ్యులు నరసింహ చారి తో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 03,** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించి కొని మంగళవారం 11 గంటలకు కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో రుద్రంపూర్ ఆర్ సి ఓ ఏ క్లబ్ నందు దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించరు. పాల్వంచలో దివ్యాంగుల కొరకు నిర్వహిస్తున్నటు వంటి శాంతి వెల్ఫేర్ డెఫ్ %డ% డంబ్ మరియు మెంటల్లీ హాండి క్యాపిడ్ స్కూల్ నుండి మరియు గౌతమి స్పెషల్ స్కూల్ నుండి వచ్చిన 50 మంది దివ్యాంగులు ఆటల పోటీలలో ఉత్సాహముగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం. షాలేం రాజు హాజరు అయినారు.

ఈ సందర్భంగా జి.ఎం. మాట్లాడుతూ%ొ% సింగరేణి ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, ఆదేశాల మేరకు ఈ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము, దివ్యాంగుల కు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లే అని వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహాయాన్ని అందించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల కొరకు శాంతి వెల్ఫేర్ స్కూల్, గౌతమి స్పెషల్ స్కూల్ చేస్తున్నటువంటి కృషిని అభినందించారు.

ఈ కార్యక్రమానికి జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్), బి.శివ కేశవరావు, సీనియర్ పి.ఓ. పర్సనల్ మజ్జి మురళి, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ వి. శ్రీనివాసరావు, శాంతి వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపల్ క్రిసోలైట్ మరియు గౌతమి స్పెషల్ స్కూల్ ప్రిన్సిపల్ గౌతమి మరియు ఉపాధ్యాయులు, 50 మంది దివ్యాంగులు, సేవా కో- ఆర్డినేటర్ సిహెచ్.సాగర్, సింగరేణి సేవా సెక్రటరీ శ్రీమతి అనిత, సేవా సభ్యులు మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పామాయిల్ పరిశ్రమ పనులు వెంటనే మొదలు పెట్టండి:మంత్రి తుమ్మల ఆదేశం



**సి కే న్యూస్ ప్రతినిధి:** కొనిజర్ల మండలంలోని అంజనపురం లో నిర్మించే పామాయిల్ పరిశ్రమ పనులు వెంటనే చేపట్టాలని గోద్రెజ్ ఆయిల్ మరియు ఆయిల్ ఫెడ్ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన క్యాంపు కార్యాలయంలో గోద్రెజ్ కంపెనీ అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగు అధికమవుతుందని ప్రైవేట్ రంగంలో కూడా పామాయిల్ ను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు .తెలంగాణలో 10 లక్షలు ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుచేయ బోతున్నారని తెలిపారు .అంజనాపురంలో పామాయిల్ పరిశ్రమ సీడ్ గార్డెన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు .పరిశ్రమ మ్యాప్ ను పరిశీలించారు ఈ కార్యక్రమంలో గోద్రెజ్ ఆయిల్ ఫెడ్ అధికారులు గోద్రేజ్ సి ఇ ఓ సౌగత్ అయోగ్ ,చావా వెంకటేశ్వరరావు పామాయిల్ రైతు నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు తాతా రఘురామ్ ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ వి వి పాలెం సొసైటీ అధ్యక్షుడు రావూరి సైదుబాబు తదితరులు పాల్గొన్నారు.

## అత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ మంజూరు కొరకై వినతి పత్రం అందేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబులెన్స్ లేక మండల ప్రజలు(రోగులు) తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గారికీ వినతి పత్రం అంధేయడం జరిగింది దీనికి వారు సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలో నియోజవర్గంలో మొదటిగా ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేష్ నాయకులు కట్టేకోల హన్మంతు,భాషాబోయిన పాపయ్య, మామిడి మోహన్ రెడ్డి,బత్తిని ఉప్పలయ్య,ఎద్దు వెంకన్న,తవిటీ వెంకటేశ్వర్లు, కానుకుంట్ల యాదగిరి,యూత్ కాంగ్రెస్ పట్టణ అద్యక్షులు గుండెగాని కిరణ్ గౌడ్,%చీూఖ×% జిల్లా ప్రధానకార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, నాతి రాము,దిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు

# పాలేరుకు తీపి కబురు...!

- మంత్రి పొంగులేటి చొరవతో జే ఎన్ టీ యూ నూతన భవన నిర్మాణానికి రూ. 108 కోట్ల రూపాయల నిధుల విడుదల
- జీవో విడుదల చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం
- మంత్రి అయ్యి ఏడాది తిరగక ముందే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం పై పాలేరు ప్రజల హర్షం



**సికె న్యూస్ ప్రతినిధి,పాలేరు :** పాలేరు ప్రజలకు తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరో తీపి కబురును అందించారు. ఆయన చొరవతో ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామంలో జే ఎన్ టీ యూ నూతన భవన నిర్మాణానికి రూ. 108 కోట్ల 60 లక్షల రూపాయల నిధుల విడుదల చేస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం మూడు రోజుల రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. పాలేరు ఎమ్మెల్యేగా పొంగులేటి గెలిచి మంత్రి అయ్యి ఏడాది తిరగక ముందే ఈ జీవో వెలువడటం విశేషం. తొలి ఏడాదిలోనే నియోజకవర్గానికి కావాల్సిన అన్ని వసతులను సమకూరుస్తూ రావడంతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయం, పర్యాటకం తదితర రంగాల్లో అన్ని నియోజకవర్గాల్లో కెల్లా పాలేరు నియోజక వర్గాన్ని అగ్రగామిగా నిలుపుతూ వస్తున్నారు. ఇదే తరుణంలో గత ప్రభుత్వంలో ఏళ్లుగా కలగా ఉన్న ఇంజనీరింగ్ విద్యార్థుల కలను సాకారం చేస్తూ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం పట్ల పాలేరు ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీ




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 03,** ఇల్లందు పట్టణంలో తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రేసింగ్ ఆఫ్ తెలంగాణగా సంవత్సర కాలంలోనే నిలబెట్టిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించేందుకు ప్రభుత్వం దిశా నిర్దేశం చేసింది. అందులో భాగంగా మంగళవారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. జగదాంబ సెంటర్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే కోరం కనకయ్య జెండా ఊపి విజయోత్సవ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్ నందు పి పి ఈ కిట్లు, హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య, మునిసిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కార్మికులకు అందజేశారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వంటల ప్రదర్శనను సందర్శించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరకాలం కావస్తున్నందున రాష్ట్రమంతట పండుగలాగా నిర్వహించేందుకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని ఒక్కొకటిగా నెరవేస్తున్నామని ప్రజలకు గుర్తు చేశారు. అతి త్వరలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చేందుకు కసరత్తులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా మన పట్టణాన్ని మనమందరం పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. పారిశుద్ధ కార్మికులకు అతి త్వరలో ఏరియల్స్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, మేనేజర్ అంకు షావలి, డిఈ మురళి, విజయోత్సవాల ఇంచార్జ్ స్వరూప, మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూర్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మున్సిపల్ కౌన్సిలర్లు వారా రవి, కటకం పద్మావతి, కొక్కు నాగేశ్వరరావు, సయ్యద్ ఆజం, గిన్నారపు రజిత, అంకె పాక నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, బంకు శీను, బోళ్ల సూర్యం, గోచికొండ శ్రీదేవి, మహిళా అధ్యక్షులు స్వరూప, ఏ ఓ శ్రీనివాస్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, అధికారులు, ప్రభుత్వాసుపత్రి సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుజాతి పౌరుషానికి ప్రతిక పల్నాడు..





- గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
- సహచర శాసనసభ్యులతో కలిసి...పల్నాటి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము
- చెన్నకేశవ స్వామి పీఠాన్ని దర్శించుకొని పూజలు చేసిన ఎమ్మెల్యే..
- తెలుగుజాతి పౌరుషానికి ప్రతిక అయిన పల్నాడు చరిత్రను ఎన్నటికీ మరువలేమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.

**కృష్ణ జిల్లా గుడివాడ : సి కే న్యూస్** పల్నాడు జిల్లా కారంపూడిలో జరుగుతున్న పల్నాటి ఉత్సవాల్లో స్థానిక ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఆహ్వానం మేరకు.. సహచర ఎమ్మెల్యేలైన వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, భాష్యం ప్రవీణ్, చీఫ్ విప్ ఆంజనేయులుతో ఎమ్మెల్యే రాము మంగళవారం ఉదయం పాల్గొన్నారు.

తొలుత భారీ ఊరేగింపుగా ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలను పల్నాడు ప్రజలు గజమాలలతో సత్కరించారు... అనంతరం శ్రీ వీర్ల అంకమ్మ, చెన్నకేశవ దేవాలయంలో సహచర ఎమ్మెల్యేలతో కలిసి రాము.. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

అనంతరం పల్నాడు యుద్ధంలో ఉపయోగించిన అమరవీరుల ఆయుధాలను ఎమ్మెల్యే రాము ఆసక్తిగా తిలకించారు. అనంతరం శ్రీ చెన్నకేశవ స్వామి వారి పీఠాన్ని ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పల్నాటి పౌరుషానికి ప్రతీక అయినా కోడిపందాలలో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము మరియు ఇతర ఎమ్మెల్యేలను మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి.. ఉత్సవాల కమిటీ పెద్దలు తమ సాంప్రదాయం ప్రకారం సత్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన ఉత్సవాల సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడారు..ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతున్న ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

కుల మతాలకు అతీతంగా జరుగుతున్న పల్నాటి ఉత్సవాలు చూస్తుంటే... పౌరుషానికి ప్రతిరూపమైన పల్నాడు చరిత్ర కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందని ఎమ్మెల్యే రాము అన్నారు. ఇంత గొప్ప వేడుకల్లో పాల్గొనే అవకాశం కల్పించిన మిత్రుడు ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డికి రాము ధన్యవాదాలు తెలియజేశారు.

చరిత్ర కలిగిన మాచర్లను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి.. పల్నాటి చరిత్రను భావితరాలకు కూడా తెలియజేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము సూచించారు.

ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సభలో పాల్గొన్న ఎమ్మెల్యేలను... ఉత్సవ నిర్వాహక కమిటీ పెద్దలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన వృషభరాజాల బల ప్రదర్శనను నాయకులు ఆసక్తిగా తిలకించారు.



## విద్యార్థులు చదువుతో పాటు వారికి ఇష్టమైన క్రీడలలో నైపుణ్యం సాధించుకోవాలి.

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 03,**
ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రీడలు కూడా మేధాశక్తిని పెంపొందించడం తో పాటు శరీరానికి మానసిక ఉల్లాసం కలిగి మంచి ఆరోగ్యంగా ఉండవచ్చని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

మంగళవారం దుమ్ముగూడెం మండలంలోని గౌరారం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. గిరిజన బాలికలు క్రీడా స్థలాన్ని ఆయన పరిశీలించారు. మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారము అందుతున్నది లేనిది విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల ల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు చదువుతో పాటు వారికి ఇష్టమైన క్రీడలలో పాల్గొని నైపుణ్యం సాధించడానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ప్రతిరోజు చదువుతోపాటు ఉదయం సాయంత్రం తప్పని సరిగా మీకు ఇష్టమైన క్రీడలలో పాల్గొనాలని, శక్తి మేర క్రీడలలో పాల్గొని మీరు అనుకున్న లక్ష్యం సాధించాలని, గత మాసంలో ఉట్నూరు లో రాష్ట్రస్థాయి క్రీడలలో ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించడం చాలా గర్వకారణం అని ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందిస్తున్నానని అన్నారు. స్పోర్ట్స్ కు సంబంధించిన క్రీడా మెటీరియల్ అన్ని పాఠశాలలకు అందిస్తానని గతంలో హెచ్ఎం లకు తెలియజేయడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుతం 80 పాఠశాలలకు క్రీడా మెటీరియల్ అందించడం జరిగిందని, మిగతా పాఠశాలలకు కూడా పంపిణీ చేస్తామని, విద్యార్థినిలు మాత్రం చదువుతో పాటు తప్పనిసరిగా క్రీడలలో పాల్గొనాలని ఆయన అన్నారు.
అనంతరం విద్యార్థిని లతో కలిసి క్రీడలలో పాల్గొని సరదాగా గడిపారు.
ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ నాగేశ్వరరావు, హెచ్ఎం మోతిర్, వార్డెన్ లక్ష్మీపతి మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ స్పోర్ట్స్ పాఠశాలలో వంటశాల గదిని పరిశీలించిన - విద్య కమిషన్ సభ్యురాలు శ్వేతా శివారెడ్డి



**డిసెంబర్ 04 (సీకే న్యూస్) చేగుంట :**చేగుంట మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్పోర్ట్స్ పాఠశాలను విద్యా కమిషన్ సభ్యురాలు శ్వేతా శివారెడ్డి మంగళవారం నాడు సందర్శించారు. పాఠశాలలోని వంట గది సరుకులను కూరగాయలు పరిశీలించారు అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని మరియు పాఠశాల ప్రిన్సిపాల్ కు సుజాతను ఆదేశించారు,పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని అనారు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనంలో ఎలాంటి అపశుభ్రత లేకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట జిల్లా విద్యాధికారి రాధా కిషన్ పాఠశాల ప్రిన్సిపల్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మెట్టు మెట్టుకో జ్యోతి... చివరకదే మకర జ్యోతి

- వీరాధివీరుడే వీరమణికంఠుడే
- పదునెనిమిది మెట్ల పడిపూజ... సకల దుర్గుణాలు దూరమగునట
- పడిపూజలో భక్తి పారవశ్యంలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి





**సి కే న్యూస్ షాద్ నగర్ :డిసెంబర్ 3:**కార్తీకమాసంలో అయ్యప్ప మాలలు ధరించి, నియమ నిష్ఠలతో, భక్తిశ్రద్ధలతో, కఠినాతి కఠినంగా తమ సర్వం, ప్రతినిత్యం అనుక్షణం, అయ్యప్ప నామస్మరణతో పులకించిపోయే అయ్యప్ప స్వాములు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే అతి ముఖ్యమైన ఘట్టం అయ్యప్ప పడిపూజ అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. ఈరోజు షాద్నగర్ పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో సత్యనారాయణ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో, సుండు శేఖర్ స్వామి నిర్వహించిన పడిపూజలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి పాల్గొన్నారు. పడిపూజ లో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అయ్యప్ప స్వాములు ఆలపించిన అయ్యప్ప గీతాలకు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. పదునెనిమిది మెట్ల పడిపూజను కనులారా తిలకించి అయ్యప్ప స్వామి దర్శనంతో పరవశించి గురు స్వామి ఆశీర్వచనం పొంది భక్తి పారవశ్య తన్మయత్వంలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి తెలియాడారు. పడి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి తో పాటు, గురు స్వామి సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది సుండు శేఖర్ స్వామి, వావిలాల సుజీవన్ స్వామి, సాయిప్రసాద్ రెడ్డి, అనిల్ రెడ్డి మరియు పట్టణ అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొననారు